వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 12, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు


## జనగామ లో జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటుకు ఎంపీ కృషి



ఎంపీ డా.కడియం కావ్య

16లో..

2 లో..



# చికెన్ ప్రియులకు షాక్ !
# చికెన్ తింటే ఖతమే ?

హెచ్ పి ఎ ఐ వ్యాప్తించకుండా జాగ్రత్త వహించాలని ప్రభుత్వం హెచ్చరిక

జీవో జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

పౌల్ట్రీ రంగానికి మరోసారి ఎదురుదెబ్బ

కిలో 220 ఉన్న చికెన్ ప్రస్తుతం 170 రూపాయలకు పడిపోయింది



వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త: పండుగ వచ్చినా పబ్బం వచ్చిన, ఆదివారం వచ్చిన లేదా దోస్తులతో కలిసి దావత్ చేసుకుందాం అనుకున్న చికెన్ ముక్క లేనిది ముద్ద దిగదు.. వేలాదిమంది కోళ్ల పరిశ్రమపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. పౌల్ట్రీ యజమానులతో పాటు చికెన్ సెంటర్లు కూడా ఈ వ్యాపారంతో లక్షల కొద్ది వ్యాపారాలు చేస్తున్నారు.కానీ గత కొన్ని రోజులుగా చికెన్ తింటే ఖతమేనని ప్రచారం జరుగుతుంది... దీంతో చికెన్ ధరలు ఒక్కసారిగా పడిపోయాయి కిలో 220 ఉన్న చికెన్ ప్రస్తుతం 170 రూపాయలకు పడిపోయింది. మరో కొన్ని రోజుల్లో ధర ఇంకా పడిపోయే అవకాశాలు స్పష్టంగా కనబడుతున్నాయి. మరోవైపు గతంలో కోళ్లకు వచ్చిన బర్డ్ ఫ్లూ వల్ల రాష్ట్రంలో అనేకమంది పౌల్ట్రీ రంగా యజమానులు ఈ రంగంపై ఆధారపడి ఉన్న చికెన్ సెంటర్ల వ్యాపారులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారు... దీంతో సాక్షాత్తు అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు మంత్రులు కూడా స్వయంగా చికెన్ తిని ఎలాంటి రోగాలు రావని ప్రజలను నమ్మించడానికి రంగంలోకి దిగడంతో అప్పుడు సద్దుమణిగింది ఇప్పుడు మరోసారి బర్డ్ ఫ్లూ..



2 లో..





సర్వంసిద్ధం చేసిన పూజారులు

అధికార యంత్రంగం దేవతల రాక కోసం ఎదురుచూపు

నడే సమ్మక్కసారలమ్మ గద్దెల శుద్ధిపండుగ

# అమ్మవార్ల ఆగమన పండుగ

**తాడ్వాయి, 12ఫిబ్రవరి, ప్రభాతవార్త :** భక్తులు కోరినకోర్కెలు తీర్చే అమ్మవార్ల పండుగ కు అంతాసిద్ధం చేశారు. మేడారంలోని సమ్మక్క, కన్నెపెల్లిలోని సారలమ్మ గద్దలను పండుగ నిర్వహనకు పూజారులు సన్నద్ధం అయ్యారు. పూజారుల సంఘం ఆధ్వర్యంలో పూజారులు, బుధవారం ఉదయమే సమ్మక్క గద్దెను నీల్లతో శుభ్రంచేసి పూలు పసుపు, కుంకుమలతో అలంకరించెదరు. సమ్మక్క పూజారి మునెందర్ ఇంట్లో ప్రత్యేకపూజలు చేస్తారు. పెద్దపూరి ఇంట్లో దూప, దీపనైవేద్యం నిర్వహించి, మామిడి తోరణాలు కట్టి, అక్కడినుంచి డోలివాయిద్యాలతో గద్దెలకు కదిలివెల్తారు. ఇక్కడ ప్రత్యేక పూజలను నిర్వహించి మొక్కులు అప్పగిస్తారు. దీంతొగద్దెలు శుద్ధిచేసె పండుగ నిర్వహన పూర్తవుతుంది.

# పురుగుల మందు తాగి ప్రేమ జంట ఆత్మహత్య



16లో..

ములుగు జిల్లా క్రైమ్, ప్రభాత వార్త : పురుగుల మందు తాగి ఇద్దరు ఆత్మహత్య చేసుకున్న ఘటన ములుగు జిల్లాలో చోటు చేసుకుంది.ఈ విషాదకర సంఘటన ములుగు జిల్లా కన్నాయిగూడెం,మండలంలోని తుపాకులగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. కుటుంబ కలహాలతో ఓ జంట మంగళవారం పురుగుల మందు తాగి మృతి చెందారు.

## చికెన్ ప్రియులకు షాక్.. చికెన్ తింటే ఖతమేనట ?

మొదటిపేజీ తరువాయి

లాంటి వ్యాధి దాన్నే ఇప్పుడు హైలీ పేతోజెనిక్ ఆవియన్ ఇన్ఫ్లూయాంజ ( హెచ్ పి ఏ ఐ) అనే నామకరణం చేశారు. ఈ వ్యాధితో వేలాది కోళ్లు చనిపోతున్నాయని ఆ వ్యాధి సోకిన చికెన్ తింటే మనుషులు తీవ్ర అనారోగ్యానికి గురవుతారని కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వమే బుధవారం జీవో జారీ చేయడంతో చికెన్ ప్రియులతో పాటు పౌల్ట్రీ రంగానికి పెద్ద దెబ్బ తగలనుంది..

ఈ వ్యాధి పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రభుత్వం జీవో జారీ... ఈ వ్యాధితో చనిపోతున్న కోళ్లను పౌల్ట్రీ యజమానులు పూడ్చివేయదానికి జాగ్రత్తలు వహించాలని అన్ని జిల్లాలా కలెక్టర్లకు ఎనిమల్ అండ్ హస్బండరీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వం జీవో జారీ చేసింది.. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పౌల్ట్రీ రంగం మరోసారి ప్రమాదంలో పడే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి..

## ఎరువులను పంట కాలానికి అనుకూలంగా వేసుకోవాలి

**బచ్చన్నపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :**

ఎరువులను పంట కాలానికి అనుకూలంగా వేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి రామారావునాయక్ అన్నారు. మంగళవారం మండలంలో జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్, వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్ఎస్బీనా మండలకేంద్రంలోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ హాజరయ్యారు.

అలాగే క్షేత్రస్థాయిలో పర్యటించి డిజిటల్ క్రాప్ బుకింగ్ విధానం ఎరువుల లభ్యత గురించి పరిశీలన చేశారు. ఇందులో భాగంగా కొన్ని గ్రామంలో డిజిటల్ క్రాప్ బుకింగ్ వివరాలు నమోదు చేసే విధానము పరిశీలించి క్రాప్ బుకింగ్ తొందరగా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో యూరియా 5046 టన్నులు, డిఏపి 110టన్నులు, పొటాష్ 437టన్నులు కాంప్లెక్స్ 3427 మెట్రిక్‌టన్నులు ఎరువుల లభ్యతకలదు. అదేవిధంగా ప్రైవేటు డీలర్లలో 1531టన్నులు సొసైటీలలో మార్క్ఫెడ్లో 2904 టన్నులు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులందరూ ఈ ఎరువులను పంటకాలానికి అనుకూలంగా వేసుకోవాలని సూచించారు. ఈకార్య క్రమంలో వ్యవసాయశాఖ మండలఅధికారి విద్యాకర్‌రెడ్డి, ఏఈవో భాగ్య తదితరులు పాల్గొన్నారు.



## మానవ అభివృద్ధి సూచికలపై శిక్షణ కార్యక్రమం




**చెన్నారావుపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

చెన్నారావుపేట గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆశాజ్యోతి మండల సమాఖ్య కార్యక్రమంలో మానవ అభివృద్ధి సూచికలపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మునిగాల దయాకర్, ఎపిఎం వేణులు మాట్లాడుతూ మహిళలంతా ఎప్పుడు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. తద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మహిళా సంఘాలు ఆదాయం, పొదుపులో పురోగతిని సాధించాలన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఆరోగ్య అంశల్లో పటిష్టంగా ఉండటం మంచిదన్నారు. తద్వారా మెరుగైన ఆరోగ్య సమాజాన్ని ఏర్పాటు చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్, సీసీలు కట్టయ్య, మాణిక్యం, సుజాత, శ్రీలత, సమాఖ్య అధ్యక్షురాలు హైమ, తాల్కి, లక్ష్మి, మమత, ఆమణి,సుద, రమేష్, తదితరులు ఉన్నారు.

## జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో న్యూ విజన్ విజయ కేతనం

### 99.87 పర్సంటేలతో

### న్యూ విజన్ ప్రథమ స్థానం

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**

జెఇఇ మెయిన్స్ తొలి విడత ఫలితాలలో 99.87 పర్సంటేలతో న్యూ విజన్ జయకేతనం మంగళవారం విడుదలైన జేఈఈ మెయిన్స్ తొలి విడత పరీక్షల్లో 2025 ఫలితాలలో నగరంలోని న్యూ విజన్ కళాశాల విద్యార్థి అజ్మీర రోషిక్ మణిదీప్ 99.89 పర్సెంట్ తో మరోసారి జయకేతనం ఎగరవేసిందని న్యూ విజన్ విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్ జీకే ప్రసాద్ తెలిపారు. న్యూ విజన్ విద్యార్థులు సాధించిన ఘనవిజయం కళాశాల నుండి 99 20 మంది విద్యార్థులు , ఫిజిక్స్ సబ్జెక్టులో 100కు 100 పర్సెంట్ న్యూ విజన్ జూనియర్ కళాశాల సాధించిందని ఈ సందర్భంగా తెలిపారు జాతీయస్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన జేఈఈ ప్రధాన పరీక్ష ఫలితాలలో అజ్మీరా రోషిక్ మణిదీప్ 99.89 ప్రీ ప్రణవ్



99.87 స్వర్ణమణిస్విక్ 199.69 రోషన్ శ్రీ హరి మండల 99.27 రమా కౌశిక్ 99.64 డి అనన్య 99.62 . జి కార్తిక్ సాయి 9.50 రఘు షణ్ముఖ ప్రియా 99.27 వి బృహస్సేన 99.23 కే మధురహాసిని 99.12 ఆర్ 99 11 ఈ బ్రాహ్మణి 19.03 జవేర్ మహేష్ ఎం భార్గవ్ సాయి 98.79 ఎం చరణ్ వెంకట్ 98.76 సిహెచ్ సాయి కృష్ణ 98.67 వంటి మరెన్నో ఉత్తమ పర్సెంటేజ్ సాధించారని తెలిపారు రాబోయే ఏప్రిల్ మే నెలలో జరగబోయే జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్ , నీట్ పరీక్షలో కూడా తమ కళాశాల విద్యార్థులు జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ పర్సంటేజ్ సాధించిన విద్యార్థులను న్యూ విజన్ విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్ జీకే ప్రసాద్ ,అకాడమిక్ డైరెక్టర్ సి హెచ్ కార్తిక్, సిహెచ్ గోపీచంద్ కళాశాల ప్రిన్సిపాల్ బ్రహ్మాచారి, శ్రీనివాస్ అధ్యాపక బృందం పాల్గొని అభినందించారు

## అంగరంగ వైభవంగా సత్యనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు

**బూర్గం పహాడ్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని తాళ్ల గొమ్మూరు గ్రామంలో వెలసి న శ్రీ భూ సమేత సత్యనారాయణ స్వామి. 29వ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కన్నుల పండుగ జరుగుచున్నాయి. ఈ బ్రహ్మోత్సవ కార్యక్రమములో రెండవ రోజు మంగళవారం శ్రీ భూసమేత సత్యనారాయణ స్వామివారికి ఉదయం 10:00 లకు పసుపు కొట్టుట పెళ్లి కుమారుని చేయ కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పాల్గొనేటందుకు చుట్టుపక్కల గ్రామాల నుండే కాకుండా జిల్లా నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేశారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేశారు.సాయంత్రం 6 గంటలకు ఎదురుకోల్ల ఉత్సవం (రాయబారోత్సవం) నిర్వహించారు. 12 వ తేదీ బుధవారం. ఉదయం 10 గంటలకు (సంక్షిప్తహోమం)సాయంత్రం 6 గంటలకు. శ్రీ సత్యనారాయణ స్వామి వారికళ్యాణ మహోత్సవం. ప్రతినిత్యం భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ తెలియజేశారు .ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మవార్లు ఆగమన పండుగ

మొదటిపేజీ తరువాయి

గ్రామంలోని గ్రామదేవతలు ముత్యాలమ్మ, మహలక్ష్మి, పోతురాజు, బొడ్రాయి దేవతలకు పసుపు, కుంకుమలు పెట్టి సర్వాంగ సుందరంగా అలంకరిస్తారు. అనంతరం ఊరిపొలిమేరల్లో బూరకచెట్లను ప్రతిష్టచేస్తారు. మామిడితోరనాలకు సొరకయ, కోడిపిల్లను దుష్టశక్తులు ఆశించకుండా ఆనతికడతారు. దీంతొ ఊరుకట్టుబడి ముగుస్తుంది. దీంతొ ప్రధానఘట్టం ప్రారంభం అయింది. శుక్రవారం దేవతలు గద్దెలకు చేరుతారు. కన్నెపెల్లె నుంచి సారలమ్మను,పూనుగొండ్లనుంచి పగిద్దరాజు (సమ్మక్కభర్త)ను ,దొడ్లనుంచి గోవిందరాజును మేడారం తరిలించెదరు ఈవ్యవహారమంతా బుధవారం రాత్రే జరుగుతుంది. శుక్రవారం సమ్మక్క దేవతను అధికారికంగా ఇద్దరు మంత్రులు కొండాసురేఖ, సీతక్క, కలెక్టర్ దివాకర్, ఎస్పీ శబరీష్ డిఎస్పీ రవీందర్ ఎండోమెంట్ ఈ ఓ రాజెందర్ ఉంటారు. బుధవారం రోజు భక్తులరాక మొదలవుతుంది. తెలంగాణ జిల్లాలనుంచి బారీఎత్తున తరలివస్తారు. పొరుగుదేశాలకు చెందిన ప్రముఖులు కూడవస్తారు. మేడారంలో ఓపండుగ వలెనె ఉంటుంది. మాఘుశుద్ద సౌర్ణమిని పురస్కరించుకుని మూడురోజుల పాటుపూజారులు మినిజాతరను చేస్తారు.

## ఘనంగా గణపతి పూజ..



**నర్మెట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :**

నర్మెట మండలకేంద్రంలోని కాకతీయులకాలంనాటి అతి పురాతన శివాలయం పూర్తిగా శిథిలం కావడంతో గంగం నరసింహారెడ్డి ఆధ్వర్యంలో భక్తులు నూతనంగా ఆలయ నిర్మాణం పనులు చేపట్టారు. కాగా, పనులు పూర్తి కాఅవడంతో భారతీ తీర్థపురస్కార గ్రహీత పూర్ణ వాజస్పతి పరాశ సరస్వతి పురాణం మహేశ్వరశర్మ పర్యవేక్షణలో అత్తినూరు పవన్ కుమార్‌శర్మ ఆధ్వర్యంలో మంగళవారం గణపతి పూజా పుణ్యాహవాచనము అరణీయ మదనం యాగశాల ప్రవేశం మండలారాధన జలాధివాస కార్యక్రమాలతో విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలను ప్రారంభించారు. బుధవారం స్థాపితదేవతా హోమములు స్నాపనం షయాదివాసం పుష్పాదివాసములు, గురువారం శివపంచాయితీలు సుబ్రహ్మణ్య ఆంజనేయ ధ్వజ నవగ్రహ సహిత శ్రీకాశీ విశ్వనాథ లింగప్రతిష్ట, మేషలగ్నం సుముహూర్తమున ప్రాణప్రతిష్ట, పూర్ణాహుతి, బలిదానం, మహానీరాజనం, ఆశీర్వచనం, మహాన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించబడతాయని వారు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రదాయాలు స్వీకరించాలని ఆలయ కమిటీ కోరింది. కార్యక్రమంలో పార్నంది శ్రీనివాస్ శర్మ ప్రయాగ నాగభూషణశర్మ, పార్నంది సతీష్‌శర్మ, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## మధ్యప్రదేశ్‌లో జరిగిన రోడ్డుప్రమాదంలో రఘునాథపల్లి వాసి మృతి

**రఘునాథపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :**



కుంభమేళ నుంచి తిరిగి వస్తుండగా మధ్యప్రదేశ్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మినీ బస్, లారీ ఢీకొనడంతో ఏడుగురు హైదరాబాద్ వాసులు అక్కడికక్కడే మృతిచెందారు. కాగా, ఈఘటనలో జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని రామరాయ బంగ్లాకు చెందిన కల్యాకరి బాలరాజ్ మృతిచెందాడు. రఘునాథపల్లి మండలంలోని రామారాయ బంగ్లాకు చెందిన కల్యాకరి బాలరాజ్ బతుకుతెరువుకోసం హైదరాబాదులో నాచారం నివసిస్తున్నారు. బాలరాజు డ్రైవర్ కమ్ ఓనర్‌గా హైదరాబాద్ నాచారం, కార్తికేయనగర్ వాసులను ప్రయాగారాజ్ తీసుకెళ్లాడని, తిరిగి వస్తుంటే ప్రమాదం సంభవించింది. ఈప్రమాదంలో డ్రైవింగ్ చేస్తున్న బాలరాజు కూడా మృతిచెందాడు. కాగా,రఘునాథపల్లి మండలం రామరాయని బంగ్లాకు చెందిన బాలరాజుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

*దుగ్గొండి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*



విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని తొగర్రాయి పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం నంగునూరి సంజీవ్-జ్యోతిర్మయి దంపతులు టూబెల్టు, త్రాగడానికి గ్లాసులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులు దాతలు బహూకరణ చేసిన వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం దాతలను శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, సారయ్య, శ్రీనివాసులు, రజిని, రఘు, నందగోపాల్, స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

## అందరికీ అండగా అందుబాటులో ఉంటా మాజీ ఎమ్మెల్యే గండ్ర

**టేకుమట్లలో ఇసిక సూర్ల రాజ్యం**

**శిలాఫలకాల పేర్ల మార్పిడి మీద ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై ఉండాలి**

*టేకుమట్ల ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*

కెసిఆర్ నాయకత్వంలోనే పనిచేస్తా, మీ అందరికీ అండగా అందుబాటులో ఉంటానని భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. మంగళవారం టేకుమట్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ. రానున్న స్థానిక ఎన్నికల్లో మన బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపుతో మన ప్రతిపక్షం కంటే అధికార ప్రభుత్వానికి దడ పుట్టేలా అభ్యర్థి ఎన్నిక మీ బాధ్యత వారి గెలుపు కూడా మీదే బాధ్యత ఓటు అనే బ్రహ్మోన్నత్స తో అధికార కాంగ్రెస్ పార్టీకి చెమటలు పట్టేలా గ్రామాలలో, ప్రజలలో మార్పు తీసుకొని వచ్చే బాధ్యత మీదేనని మాజీ శాసనసభ్యులు అన్నారు. టేకుమట్ల మండలంలో ఇసికాసురుల రాజ్యం బాగా నడుస్తుంది దీనిని అరికట్టే బాధ్యత జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు యంత్రాంగం బాధ్యత తీసుకోవాలని వారు కోరారు. స్థానిక శాసనసభ్యులకు శిలాఫలకాల పేర్ల మార్పిడి మీద ఉన్నంత శ్రద్ధ భూపాలపల్లి అభివృద్ధిపై ఉంటే బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, టేకుమట్ల మాజీ ఎంపీటీసీ ఆది రఘు సునీత, మాజీ సర్పంచులు యు ద్ధమారి మహేష్, బిళ్ళ కంటి ఉమేందర్రావు, రాజయ్య, నేరెళ్ల శ్రీనివాస్, చదువు మధుర మహేందర్ రెడ్డి, పున్నం కోమల చంద్రయ్య, నల్లబెల్లి రమా రవీందర్, మాజీ ఎంపీపీ బందెల నరేష్, పిఎసిఎస్ డైరెక్టర్ దొడ్ల కోటి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పసరగొండ లక్ష్మణ్, గువ్వాడి శివ, నేరెళ్ల రామకృష్ణ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ పోతనవేని ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల జాబిత ప్రదర్శన

*దుగ్గొండి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*

పోలింగ్ కేంద్రాల జాబిత ప్రదర్శనను ఎంపిడివో డా.అరుందతి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ప్రదర్శించారు. 37357 ఓటర్లు, 65 పోలింగ్ కేంద్రాలతో కూడిన ముసాయిదా తుది జాబితాను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, సూపరిండెంట్ రవికుమార్, సీనియర్ అసిస్టెంట్ రేణుకదేవి, జూనియర్ అసిస్టెంట్ శ్రతజ్ఞ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

**-జడ్పీసీఈవో**

*దుగ్గొండి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*



గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని జడ్పీసీఈవో రాంరెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుదవారం గ్రామపంచాయతీ ఎన్నికలు రిటర్నింగ్ అధికారులకు, ఫేజ్-1, ఫేజ్-2 అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఎలాంటి తప్పిదాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఫేజ్-1 అధికారులు నామినేషన్ ప్రక్రియ నుండి గుర్తులు కేటాయించేంత వరకు బాధ్యత ఉంటుందన్నారు, ఫేజ్-2 అధికారులు గ్రామపంచాయతీ ఒకరు చొప్పున ఎన్నికలు నిర్వహించడం, రిజల్ట్స్ అనౌన్స్ చేసే వరకు వారి బాధ్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో డా.అరుందతి, నల్లబెల్లి ఎంపిడివో నర్సింహమూర్తి, ఎంపివో శ్రీధర్‌గౌడ్, మాస్టర్ ట్రైనర్ కనకయ్య, బాలాజీరావు, ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి, భద్రమ్మ, జ్యోతిలక్ష్మి, కాళిదాసు, కృష్ణమూర్తి, రాంచందర్, శాంతికుమారి, స్వరూప, ప్రకాష్, సుధాకర్‌రావు, రమాదేవి, అనురాధ, వసంత, కైలసం, ఐలయ్య, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గురిజాల రామలింగేశ్వర భజన మండలి అధ్యక్షుడిగా వీరబోయిన శ్రీనివాస్

*నర్సంపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*



మండలంలోని గురిజాల గ్రామానికి చెందిన శ్రీరామలింగేశ్వర భజన మండలి అధ్యక్షుడిగా వీరబోయిన శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన సమావేశంలో శ్రీరామలింగేశ్వర భజన మండలి అధ్యక్షుడిగా వీరబోయిన శ్రీనివాస్‌ను, కార్యదర్శిగా ముదురు రాజును, భజన మండలి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో భజన మండలి అధ్యక్షులుగా ఎన్నుకున్న, సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## అపరాధ రుసుముతో టాస్ పరీక్షల తేదీ పొడిగింపు!

*ప్రభాతవార్త హనుమకొండ విద్యావిభాగం, ఫిబ్రవరి 11:*

తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం(టాస్) ఆధ్వర్యంలో ఏప్రిల్ మరియు మే నెలలలో నిర్వహించే పదో తరగతి, ఇంటర్ ( ఓపెన్ ఓపెన్ ) పరీక్షల ఫీజు గడువు పొడగించినట్లు ఉమ్మడి జిల్లా సమన్వయ అధికారి సదానందం గౌడ్ సోమవారం ఒ ప్రకటనలో తెలిపారు. తత్కాల్ కింద ఈ నెల 11 నుంచి 13 వరకు విద్యార్థులు రూ.500, ఇంటర్ రూ.1000 అపరాధ రుసుంతో పరీక్ష ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు. వివరాలకు 9346020003 నెంబర్లో సంప్రదించాలని తెలిపారు.

## ప్రాణాలైనా ఇస్తాం ... పంట భూమిని ఇవ్వం

**గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే రోడ్డు బాధిత రైతులు**

*పరకాల ఫిబ్రవరి 11 (ప్రభాత వార్త )*

గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణానికి మా పంట భూములను ఇవ్వం... ప్రాణాలు ఇవ్వమన్నా ఇస్తామని భీష్మించారు. అధికారులకు పాలకులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోకపోగా పోలీసులను పెట్టి భూములను లాక్కుంటున్నారని మంగళవారం బాధితులు పాత్రికేయులకు తెలిపారు. భూ నిర్వాసితులవుతున్న పరకాల, భూపాలపల్లి నియోజకవర్గ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సందర్భంగా మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులు తమకు న్యాయమైన పరిహారం ఇవ్వాలంటూ ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. రైతులకు తక్కువ పరిహారం ఇచ్చి బలవంతంగా భూములు లాక్కోవడం అన్యాయమన్నారు. వ్యవసాయ పంట భూములు పోతే మాకు దిక్కు లేదని, మా భూములు ఇచ్చేది లేదన్నారు. తమకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతామన్నారు. కార్యక్రమంలో రామచంద్ర రావు, రాజిరెడ్డి, లక్కం వేణు, రఘు, సంతోష్, సాంబయ్య, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

**పరకాల డిఎల్పిఓ షర్ఫుద్దీన్ .**

*శాయంపేట ఫిబ్రవరి 11 ,ప్రభాత వార్త :*



రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని పరకాల డిఎల్పిఓ ఎండి.షర్ఫుద్దీన్ అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ ఎన్నికల విధులను నిర్వర్తించనున్న రిటర్నింగ్ అధికారులకు రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన ట్రైనర్ లతో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరకాల డిఎల్పిఓ ఎండి. షర్ఫుద్దీన్ మాట్లాడుతూ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను పూర్తి పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా ప్రతి అధికారి పూర్తి నిబద్ధతతో పనిచేయాలని అన్నారు. ఎన్నికల నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి, వాటిని ఖచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎన్నికలు బ్యాలెట్ పత్రాల ద్వారా జరుగనున్న నేపథ్యంలో, నోటిఫికేషన్ జారీ నుండి నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు, పోలింగ్, కౌంటింగ్ వరకు ప్రతి దశలో రిటర్నింగ్ అధికారులు అత్యంత జాగ్రత్తగా, పూర్తిస్థాయిలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ ఎన్నికల నిర్వహణ శిక్షణను ట్రైనర్స్ శ్రీనివాస స్వామి, రాజారాం అధికారులకు స్థానిక సంస్థ ఎన్నికల నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో పణిచంద్ర, ఎంఈఓ రంజిత్ కుమార్, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ బిక్షపతి, మండల వ్యవసాయ శాఖ అధికారి గంగా జమున, డిప్యూటీ తహసిల్దార్ ప్రభావతి, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారి యొక్క కుటుంబాన్ని విమర్శించే నైతిక అర్హత లేదు దయాకర్ ఖబడ్దార్

*రాయపర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 11*

ఝాన్సీ రెడ్డి గారి కుటుంబాన్ని విమర్శించే నైతిక అర్హత బిఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదుతమ సేవలను నియోజకవర్గ వ్యాప్తంగా విస్తరించాలనే ఝాన్సీ రెడ్డి గారు రాజకీయాల్లోకి వచ్చారుసంక్షేమ పథకాల అమలులోను డబ్బులు దండుకున్న నీచ చరిత్ర దయాకర్ రావుదిదయాకర్ రావు అవినీతిని త్వరలో బట్టబయలు చేస్తాం పాలకుర్తి ప్రజలు ఈసారి ఎన్నికల్లో అహంకారానికి కాకుండా అభివృద్ధిని నమ్ముకున్నారు ఈరోజు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, నిన్న నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారి, పైన నిరాధారణమైన అనుచిత వాక్యాలు చేసిన, బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలను ఖండిస్తూ, ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది, తొర్రూరు బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాజీ టీపీసీసీ కార్యదర్శి ..బిల్లా సుధీర్ రెడ్డిఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి గారి కుటుంబాన్ని విమర్శించే నైతిక అర్హత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, బిఆర్ఎస్ నాయకులకు లేదు నిరాధారణమైన వ్యాఖ్యలు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు బహిరంగ సభలు చెప్పాలి పార్టీలు మారడం గురించి దయాకర్ రావు, తన అనుచరుల ద్వారా మాట్లాడించడం, హాస్యాస్పదమని, పూటకో పార్టీ మారే నీచమైన చరిత్ర దయాకర్ రావు గారిని దుయ్యబట్టారు, దయాకర్ రావు సుదీర్ఘ రాజకీయ చరిత్రలో తన అనుచరులెవరు బాగుపడలేదని, తనను వీడిన వారందరూ మంచి స్థాయిలో ఉన్నారని తెలిపారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ టిఎం కృష్ణమాచార్యులు, ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య, వల్లపు కుమార్, పట్టణ గ్రామపార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్ ప్రధాన కార్యదర్శి సోడెపు శ్రీనివాస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, యూత్ నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.




## కాళేశ్వరంలో నేడు గోదావరి హారతి

*కాటారం, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త*

యశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరంలో ప్రతి నెల పౌర్ణమి రోజు నిర్వహించు గోదావరి నది హారతి కార్యక్రమం నేడు బుధవారం రోజున సాయంత్రం 500 గంటలకు దేవాలయం నుండి మంగళ వాయిద్యములతో గోదావరి వద్దకు వెళ్లి హారతి కార్యక్రమం నిర్వహించ బడునని కాళేశ్వర దేవస్థానం ఈవో ఎస్ మహేష్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. భక్తులు, స్థానికులు అందరూ పాల్గొనవలసిందిగా కోరుతున్నట్లు ప్రకటించారు.

## చింతకాని సబ్ సెంటర్ లో నేషనల్ ఎంక్వాస్ అసోసియేషన్ కార్యక్రమం

*కాటారం, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త*



కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల చింతకాని సబ్ సెంటర్లో ఇన్క్వాస్ వర్చువల్ నేషనల్ అసెసర్స్ డాక్టర్ స్వామి కపాడియా మరియు డాక్టర్ శరణప్ప గంగెర్ ఆధ్వర్యంలో నేషనల్ ఎంక్వస్ అసోసియేట్ కార్యక్రమం జరిగింది. ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి, గర్భవతుల సేవలు మరియు బాలింత సేవలు, పిల్లలకు అందుతున్న టీకాల గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ మరియు జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. శ్రీదేవి మరియు డాక్టర్ ఉమా దేవి, డాక్టర్ ప్రమోద్, స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ మోనిక, డాక్టర్ హారిక, జిల్లా ఎక్వాస్ ప్రోగ్రాం టీం చిరంజీవి, మధుగారు ఎంఎల్ హెచ్ పీ డాక్టర్స్ గీత ప్రియాంక, హెల్త్ సూపర్వైజర్స్ పద్మావతి, సరళ, ఆరోగ్య విస్తారణా ధికారి స్వామి, హెల్త్ అసిస్టెంట్ కాపర్తి రాజు, తేజావత్ సమ్మయ్య, ఏఎన్ ఎం లు ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్య, ఉపాధి, సంక్షేమం బీజేపీతోనే సాధ్యం

### బీజేపీ మండల అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్

*కాటారం, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రం లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ మండల స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో బీజేపీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ అంజిరెడ్డికి సంబంధించిన ఎన్నికల కరపత్రంని మండల బీజేపీ నాయకులతో కలిసి విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. 6 గ్యారెంటీల అమలు చేయడం లో కాంగ్రెస్ పార్టీ విఫలం అయిందని, విద్య కు 15 బడ్జెట్ కేటాయించలేక పోయిందని, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువత ను మోసం చేసింది అని,కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి తన కార్పొరేట్ విద్య వ్యాపారం కోసమే పోటీ చేస్తున్నాడని, తెరాస అసలు అభ్యర్థి నే పెట్టలేదు కాబట్టి మండలిలో ప్రశ్నించే గొంతుక అయినా బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కాటారం మండలం లో బీజేపీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రచారం కోసం ప్రతి 25 మంది ఓటర్ల కు ఒకరిని ఇంచార్జిగా, జిల్లా పార్టీ నుండి సమన్వయము కోసం కాటారం బీజేపీ ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ గా మహాదేవపూర్ మాజీ మండల అధ్యక్షులు ఆకుల శ్రీధర్, కోకన్వీనర్ గా బండం మల్లారెడ్డి ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్, ఎమ్మెల్సీ మండల కన్వీనర్ ఆకుల శ్రీధర్, సీఓ కన్వీనర్ బండము మల్లారెడ్డి, సీనియర్ నాయకులు చీర్ల తిరుపతి రెడ్డి, అయిత వీరారెడ్డి, జిల్లెల్ల శ్రీశైలం,ఐలయ్య యాదవ్, బొంతల రవి, మంత్రి సునీల్,పర్వవేనా రమేష్, స్వామి యాదవ్, చీర్ల అశోక్ రెడ్డి, గంట మహేష్, కస్తూరి తిరుపతి, పాల్గొన్నారు.

## ఘనంగా పుట్ట శైలజ జన్మదిన వేడుకలు

*మహాదేవపూర్, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు కేదారి గీత ఆధ్వర్యంలో మంథని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు పుట్ట శైలజ జన్మదినం సందర్భంగా ప్రత్యేక కేక్ కట్ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మహదేవ పూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాబు, మాజీ ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, టౌన్ అధ్యక్షులు కుర తోట రాకేష్, యూత్ మండలాధ్యక్షుడు అలీమ్ ఖాన్, మాజీ గౌరవ వార్డు సభ్యులు శంకర్, సిరంగి రవీందర్, మాజీ కాళేశ్వరం దేవస్థాన చైర్మన్ పోత వెంకటస్వామి, సాజిత్, రాజశేఖర్, కారంగుల బాబురావు, వంశీ, మధు , ఇస్రాక్, నరసింహస్వామి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీ

*భూపాలపల్లి, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త*



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో కమిషనర్ బి శ్రీనివాస్ మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. భూపాలపల్లి పట్టణంలో సి.ఆర్.నగర్ యందు గల డ్రై రిసోర్స్ కలెక్షన్స్ సెంటర్ (డి ఆర్ సి సి), డంపింగ్ యార్డు, వర్మి కంపోస్ట్ షెడ్ మరియు హనుమాన్ నగర్ లో గల ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ని కార్యాలయపు మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ బి. మానస , ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ జి. నవీన్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం. దేవేందర్ తో కలిసి పరిశీలించారు. అక్కడ జరుగుతున్నటువంటి పనులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు సలహాలు తెలియపరచడం జరిగింది. డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్ నందు పవర్ కనెక్షన్ అత్యవసరం ఉన్నందున పవన్ కనెక్షన్ వెంటనే తీసుకోవాలని మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఆదేశాలు జారీ చేశారు. డ్రై రిసోర్స్ కలెక్షన్స్ సెంటర్ ద్వారా పట్టణంలో సేకరిస్తున్నటువంటి చెత్త నుండి వర్మి కంపోస్ట్ తయారు చేయుట గురించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సానిటరీ ఇన్స్పెక్టర్ ఆదేశించారు. వర్మీ కంపోస్ట్ షెడ్ యందు నీటి అవసరం ఉన్నందున వర్మి కంపోస్ట్ షెడ్డు వద్ద నూతనంగా బోర్ వేయవలసిందిగా మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ను కోరారు. పట్టణంలో గల సేకరించు చెత్తను డంపింగ్ యార్డ్ లో తగు జాగ్రత్తలు ఉండే విధంగా డంపు చేస్తూ రానున్న వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఫైర్ కాకుండా తగిన చర్యలు తీసుకొన వలసిందిగా అధికారులకు సూచించారు. హనుమాన్ నగర్ లో గల నూతనంగా నిర్మించిన అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను వీలైనంత త్వరగా అనిమల్ బర్త్ కంట్రోల్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## మానసిక వేధింపులతో బావిలో దూకి వ్యక్తి ఆత్మహత్య

*టేకుమట్ల ఫిబ్రవరి 11 (ప్రభాత వార్త :*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన చింతల రవి(48) అనే వ్యక్తి బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు, పోలీసులు తెలిపారు. స్థానిక ఎస్ఐ దాసరి సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం చింతల రవి చిట్యాల మండలం చింతకుంట రామయ్య పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి అని , గత కొన్ని సంవత్సరాలుగా అత్తగారు ఊరైన వెలిశాలలో నివాసం ఉంటూ హోటల్ నడుపుతున్నాడని, గత కొన్ని రోజులుగా భార్య సునీతతో గొడవ పడుతూ ఉండేవాడని, భార్య సునీత, మామ ఆనందపు సమ్మయ్య, అత్త భాగ్యలక్ష్మి, మృతుడి మరదలు పూర్ణిమ, తోడల్లుడు ఎల రవి, మృతుడు రవిని తరచుగా మానసికంగా వేధిస్తూ ఉండేవారని, అత్తమామలు మరదలు తోడల్లుడు వేధింపుల వల్లనే మానసిక పొంగిపోయి గ్రామ సమీపంలోని వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని, మృతుడి తల్లి చింతల రాజేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ దాసరి సుధాకర్ తెలిపారు.

## ర్యాలీని విజయవంతం చేయాలి

### మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శ్రీదేవి.

*చిట్యాల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :*




నేడు జిల్లా కేంద్రంలో జరిగే ర్యాలీకి మండలంలోని మహిళ నాయకురాళ్లు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చిట్యాల మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం బిసి కుల గణనను సాహసోపేత నిర్ణయం తీసుకుని పూర్తి చేసిందని తెలిపారు. అలాగే దశాబ్దాల కాలంగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ వర్గీకరణ పై అసెంబ్లీలో తీర్మానం చేయడం కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయమని గుర్తు చేశారు. ఈ సందర్భాలను గుర్తు చేస్తూ, జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే సంబరాల ర్యాలీ, అనంతరం జరిగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## కుల గణనను రీ సర్వే చేయాలని అనడం అవివేకం

### కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మధు వంశీకృష్ణ

*చిట్యాల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన విజయవంతం అయిందని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ అన్నారు. మంగళవారం ఆయన ఇక్కడ మాట్లాడుతూ బీసీ కులగనన కోసం ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని పూర్తి చేసిందని గుర్తు చేశారు. కుల గణనలో పాల్గొనని మాజీ మంత్రి కేటీఆర్ రీ సర్వేకు ఆదేశించడం ఆయన అవివేకానికి నిదర్శనమని మండిపడ్డారు. చెడపకురా... చెడెదవు అనే సామెతకు కేటీఆర్ వ్యాఖ్యలు నిదర్శనంగా నిలుస్తాయని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వ విజయమని పునరుద్ఘాటించారు. దశాబ్దాల కాలంగా దగా పడుతున్న ఎస్సీ కుల వర్గీకరణ కోసం సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టడం పై హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం సాధించిన విజయాలపై బుధవారం జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ల ఆధ్వర్యంలో నిర్వహించనున్న విజయోత్సవ ర్యాలీ , సభలకు మండలంలోని కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట జిల్లా, మండల నాయకులు చిలుకల రాజ కొమురయ్య, గంగాధరి రవి, సదానందం తదితవు ఉన్నారు.

## శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో ఐదు రోజులపాటు భజనలు

*గణపురం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*

మండలంలోని ధర్మ రావు పేట శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం నుండి శనివారం వరకు ఐదు రోజులపాటు ధార్మిక కార్యక్రమంలో భాగంగా భజనలు నిర్వహించనున్నారుధర్మరావుపేట దేవాలయంలో భజనలకు అవకాశం కల్పించిన వరంగల్ ఉమ్మడి జిల్లా టిటిడి కోఆర్డినేటర్ రామిరెడ్డి కృష్ణమూర్తికి ఉమామహేశ్వర సేవా సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ కృతజ్ఞతలుతెలిపారు. విజయవంతానికి గ్రామస్థులు భజన మండలి సభ్యులు సహకరించాలని సుభాష్ ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు.



## కులగన రిపోర్టు ఆమోదయోగ్యం కాదు

### బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు

*ఫిబ్రవరి 11, ప్రభాతవార్త బాలసముద్రం*

:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కులగణన రిపోర్టులలో బలహీన వర్గాల జనాభా కి సంబంధించిన సమాచారం అశాస్త్రీయంగా ఉండడం వలన బీసీలకు జరుగుతున్న నష్టాన్ని, అన్యాయాన్ని లోక్ సభ ప్రతిపక్ష నేత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీకి లేక ద్వారా తెలియజేస్తున్నామని బీసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు తెలియజేశారు. వివిధ కుల సంఘాలు బీసీ సంఘాల నాయకులతో హనుమకొండ హరిత కాకతీయ హోటల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డాక్టర్ శేషు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన కులగణ రిపోర్ట్ లో బీసీల కుల గణనకు సంబంధించిన సమాచారము అశాస్త్రీయంగాను, అసమగ్రంగా ఉందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము 2015లో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో 51 ఉన్న బీసీల జనాభా 46 శాతానికి ఎలా తగ్గింది 1.88 కోట్ల గా ఉన్న బీసీల జనాభా 1.64 కోట్లకు ఎలా తగ్గిందో ప్రభుత్వం సరైన వివరణ ఇవ్వకుండా బీసీలకు చేస్తున్న అన్యాయాన్ని రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్తామని తెలియజేసినారు. కులగణ సర్వేలో



సంచార జాతులు, వలస కూలీలు పూర్తి సమాచారం సేకరించకుండా బీసీల జనాభాను తక్కువ చేసి చూపిస్తున్నారని విమర్శించారు. కాబట్టి కులగణన రిపోర్ట్ పై బీసీలకు ఉన్న అభ్యంతరాలను రాహుల్ గాంధీకి మెయిల్ ద్వారా తెలియజేస్తూ జోక్యం చేసుకొని బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దాలని విజ్ఞప్తి చేసినారు. రాహుల్ గాంధీ సమయం ఇస్తే గులగాలపై ఉన్న అభ్యంతరాలపై పూర్తి సమాచారం అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు దారిబోయిన సతీష్, నూతనకంటి ఆనందం, సేదునూరి రాజమోళి, ప్రతాపగిరి, విజయకుమార్, సోమిడి అంజన్ రావు, ఐలాపురం వేణు చారి, డాక్టర్ పాలడుగు సురేందర్, డాక్టర్ రమేష్, యశ్వంత్ యాదవ్, వంగ పండ్ల నరేందర్, వినయ్ బంక రాజేష్. డానియల్, కృష్ణకుమార్, రాచకొండ ప్రవీణ్, దామెర కొండ కొమరయ్య పాల్గొన్నారు.




## సర్పంచ్ ల తర్వాత ప్రాదేశిక పదవులకు దూరం

### స్థానికంలో ప్రాదేశీకానికి ప్రాధాన్యతా

*(పరకాల ప్రభాత వార్త )*

పల్లె ప్రజలు పలు సమస్యలతో ఏడాది కాలంగా సతమతమవుతున్నారు. 2024 ఫిబ్రవరి 3న సర్పంచులు తమ పదవులకు కాలపరిమితి అయిపోవడంతో తొలగిపోయారు. ఏడాది కాలం ప్రత్యేకాధికారుల పాలనలో ఎలాంటి సమస్యలను పరిష్కరించుకోలేని పరిస్థితి ప్రజలు చవిచూస్తున్నారు. తొలుత పదవులు వీడినవారు సర్పంచ్ కాగా తదుపరి ప్రాదేశిక పదవీ కాలపరిమితి గడిచిపోవడంతో 2024 జూన్ 3 తో పదవికి దూరమయ్యారు. అలాంటి తరుణంలో ప్రాధాన్యత క్రమంలో ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా తొలుత మండల ప్రాదేశిక పదవులైన జడ్పిటిసి,ఎంపిటిసి ల ఎన్నికలకు ప్రాధాన్యత నిస్తున్నారు. గ్రామాన్ని గ్రామ ప్రజలను చూసుకునే గ్రామపంచాయతీ పాలకవర్గానికి ఎందుకు ప్రాధాన్యత ఇవ్వడంలేదని జనం ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే గ్రామాలలో పలు సమస్యలు తీష్ట వేసి ఉన్నాయని చెబుతున్నారు. కాగా ప్రత్యేక అధికారులు ప్రత్యేక అధికారులు మాత్రమేనని విమర్శిస్తున్నారు. ఇప్పటికీ గ్రామాలలో అప్పులు చేసి సర్పంచులు చేసిన అభివృద్ధి పనులే సాక్ష్యంగా నిలిచి ఉన్నాయి. అంతే తప్ప ప్రభుత్వం నుంచి జరిగిన అభివృద్ధి ఏమీ లేదని అంటున్నారు. పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ దామాల ఏర్పాటు, డంపింగ్ యార్డులు, సైడు కాలువలు, రోడ్ల నిర్మాణాలు చేయకుంటే కార్యదర్శులు సర్పంచ్ లపై సస్పెండ్ చేసే చర్యలు తీసుకుంటామని పాలకులు ఆదేశాలు జారీ చేయడంతో అప్పులు చేసి పనులు చేశారు. అలాంటిది బిల్లుల చెల్లింపులనూ, ఎన్నికల్లోనూ సర్పంచులకు అన్యాయం జరుగుతోందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

### ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు

*పరకాల ఫిబ్రవరి 11 (ప్రభాత వార్త )*

రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని పరకాల,నడికూడ ఎంపిడిఓలు పెద్ది ఆంజనేయులు, చేతన్ కుమారులు సూచించారు. మంగళవారం పరకాల వ్యవసాయ మార్కెట్ లోని రైతు వేదికలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల విధులను నిర్వర్తించనున్న రిటర్నింగ్ అధికారులకు రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన ట్రైనర్ లతో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీఓ పెద్ద ఆంజనేయులు మాట్లాడుతూ..గతంలో నిర్వహించిన ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వహించాలని హితవు పలికారు. ఈ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను పూర్తి పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా ప్రతి అధికారి పూర్తి నిబద్ధతతో పనిచేయాలని అన్నారు. ఎన్నికల నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి, వాటిని ఖచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎన్నికలు బ్యాలెట్ పత్రాల ద్వారా జరుగనున్న నేపథ్యంలో, నోటిఫికేషన్ జారీ నుండి నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు, పోలింగ్, కౌంటింగ్ వరకు ప్రతి దశలో రిటర్నింగ్ అధికారులు అత్యంత జాగ్రత్తగా, పూర్తిస్థాయిలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థికి పూర్తి అవకాశం కల్పించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన తక్షణమే ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కావాలని, అభ్యర్థులు ఎన్ని నామినేషన్లు సమర్పించినా వాటిని పూర్తిగా పరిశీలించి, ఆమోదించినవి, తిరస్కరించినవి, తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా ప్రకటించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియను పూర్తి క్రమబద్ధంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు ప్రతి అధికారి పూర్తి నిబద్ధతతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల,నడికూడ మండలాల రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## అసత్య ఆరోపణలతో పదవీచ్యుతుడు

### కోర్టు ఆదేశాలతో బాధ్యతలు

*పరకాల ఫిబ్రవరి 11 (ప్రభాత వార్త )*

అసత్య ఆరోపణలకు గురైన పరకాల పిఎసిఎస్ చైర్మన్ గుండె బోయిన నాగయ్యను ఆ శాఖ పదవీ చ్యుతుడిని చేసింది. బాధ్యుతుడైన చైర్మన్ కోర్టు ను ఆశ్రయించగా మంగళవారం కోర్టు ఇచ్చిన తీర్పుతో తిరిగి పదవిలో చేరారు. బాధ్యతలు చేపట్టిన నాగయ్య మాట్లాడుతూ రానున్న రోజుల్లో సొసైటీ ని అభివృద్ధికి కృషి చేస్తూ జిల్లాలోనే ఆదర్శంగా నిలిసేలా చేస్తామన్నారు. రైతులకు రుణాలు, ఎరువులు సకాలంలో అందిస్తామన్నారు. సిబ్బంది తప్పిదంతో కొంత కాలంపాటు సస్పెన్షన్ లో ఉన్నట్టుగా కోర్టు ఉత్తర్వులతో మంగళవారం తిరిగి చైర్మన్ గా బాధ్యతలు చేపట్టినట్లుగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు పంచగిరి శ్రీనివాస్



పిట్ట రమేష్ చెరిపెల్లి సునీత శంకర్, కూరాకుల పద్మ ఎల్లయ్య, కొడపాక కృష్ణంరాజు, మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి,మాదారం పిఎసిఎస్ చైర్మన్నల్లెల్ల లింగమూర్తి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు చింతి రెడ్డి మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు బోచ్చు కుమార్, ఆరే సాంబరెడ్డి, రత్నాకర్ రెడ్డి, బాబు, జీవన్ రవికుమార్ దిలీప్ వెంకటరెడ్డి రమేష్ రాజు భద్రయ్య మాచర్ల బాబు, ఏరుకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అసత్య ఆరోపణలతో పదవీచ్యుతుడు

### కోర్టు ఆదేశాలతో బాధ్యతలు

*పరకాల ఫిబ్రవరి 11 (ప్రభాత వార్త )*



అసత్య ఆరోపణలకు గురైన పరకాల పిఎసిఎస్ చైర్మన్ గుండె బోయిన నాగయ్యను ఆ శాఖ పదవీ చ్యుతుడిని చేసింది. బాధ్యుతుడైన చైర్మన్ కోర్టు ను ఆశ్రయించగా మంగళవారం కోర్టు ఇచ్చిన తీర్పుతో తిరిగి పదవిలో చేరారు. బాధ్యతలు చేపట్టిన నాగయ్య మాట్లాడుతూ రానున్న రోజుల్లో సొసైటీ ని అభివృద్ధికి కృషి చేస్తూ జిల్లాలోనే ఆదర్శంగా నిలిసేలా చేస్తామన్నారు. రైతులకు రుణాలు, ఎరువులు సకాలంలో అందిస్తామన్నారు. సిబ్బంది తప్పిదంతో కొంత కాలంపాటు సస్పెన్షన్ లో ఉన్నట్టుగా కోర్టు ఉత్తర్వులతో మంగళవారం తిరిగి చైర్మన్ గా బాధ్యతలు చేపట్టినట్లుగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు పంచగిరి శ్రీనివాస్ పిట్ట రమేష్ చెరిపెల్లి సునీత శంకర్, కూరాకుల పద్మ ఎల్లయ్య, కొడపాక కృష్ణంరాజు, మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి,మాదారం పిఎసిఎస్ చైర్మన్నల్లెల్ల లింగమూర్తి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు చింతి రెడ్డి మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు బోచ్చు కుమార్, ఆరే సాంబరెడ్డి, రత్నాకర్ రెడ్డి, బాబు, జీవన్ రవికుమార్ దిలీప్ వెంకటరెడ్డి రమేష్ రాజు భద్రయ్య మాచర్ల బాబు, ఏరుకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందే

*పరకాల ఫిబ్రవరి 11 (ప్రభాత వార్త )*

ఎస్సీ వర్గీకరణలో మాదిగలకు అన్యాయం జరిగిందని ఎంఎస్ పి జాతీయ నాయకుడు మంద కుమార్ మాదిగ మండిపడ్డారు. మంగళవారం పరకాల పట్టణంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకుశంకర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మంద కుమార్ మాదిగ హాజరై మాట్లాడుతూ...ఇష్టారాజ్య వర్గీకరణతో తమకు న్యాయమైన వాటా దక్కలేదని తెలిపారు. రాష్ట్రంలో 15 లక్షల జనాభా ఉన్న మాలలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించారని, ఈ లెక్కన 32 లక్షల మంది ఉన్న మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు రావాల్సి ఉన్నా ఉద్దేశపూర్వకంగానే తమకు దక్కకుండా చేశారని ఆరోపించారు. మాదిగలకు జనాభా నిష్పత్తి కన్నా రిజర్వేషన్లు తక్కువ వస్తున్నాయని సీఎం రేవంత్‌రెడ్డికి ముందే తెలుసని విమర్శించారు. వర్గీకరణలో లోపాలతో వెనుకబడిన కులాల గ్రూప్‌లోకి అభివృద్ధి చెందిన కులాలు వచ్చాయని ఆరోపించారు. అనంతరం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పరకాల మండల నూతన కమిటీ ఎన్నుకున్నారు. పరకాల మండల ఎమ్మార్పీ అధ్యక్షునిగా చిలువేరు ప్రవీణ్, ఉపాధ్యక్షునిగా కొమ్ముల చిరంజీవి,సిలివేరు నరేష్, ప్రధాన కార్యదర్శిగా కొయ్యడ కుమార్, కార్యదర్శిగా పెండ్యాల సురేష్, పసుల నాగరాజు లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలోవేల్పుల సూరన్న , ఎమ్మెర్పీ జాతీయ నాయకుడు మంద రాజు, అజయ్, కామారెడ్డి పల్లె గ్రామ శాఖ అధ్యక్షుడు మంగళపల్లి రాజు, వెంకటాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు చిలువేరీ కోటి, పెండల చంద్రమోళి, పెండల రవీందర్,పెండల శోభన్,మచ్చ సురేష్, శివ, రాకేష్,రాజ్ కుమార్,దొమ్మటి నాగరాజు,కొయ్యడ శివ తదితరులు పాల్గొన్నారు.



# ఎంపిటిసి,జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

**.రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారుల శిక్షణ తరగతుల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**






**ములుగు జిల్లా ప్రభాత వార్త,** మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు మొదటి దశ శిక్షణ తరగతులు నిర్వహించారు. త్వరలో జరగబోయే ఎంపిటిసి, జెడ్పీటీసీ సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమంర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 87 ఎంపిటిసి, 10 జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధ నలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు.ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్.ఓలు నోటిఫికేషన్ జారీ చేసి,ఆ రోజు నుండే ఎంపిటిసి, జెడ్పీటీసీ స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు.దీనిని దృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసుకుని,నోటిఫికేషన్ లో స్పష్టంగా వివరాలను పొందుపర్చాలని అన్నారు.నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనా అన్నది ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని అన్నారు.అదేవిధంగా నామినేషన్ల ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా, వారి తరపున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు.బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని, అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని అన్నారు.నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి ప్రతి రోజు త్వరితగతిన డైలీ రిపోర్టును పంపించాలని, సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ చివరి సమయంలో, విత్ డ్రా సమయాల్లో వీడియో చిత్రీకరణ చేయిస్తే, తగిన ఆధారాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా పక్కాగా జరిగితే, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ,స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలకు కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. ఈ శిక్షణ తరగతుల్లో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఎంపిడిఓ లు, ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలు పాల్గొన్నారు.

# మేడారం జాతర నిర్వహణకు పటిష్ట భద్రత






**జిల్లా ఎస్పీ శబరిష్ ఐపిఎస్**

**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,**

మినీ మేడారం జాతర సందర్భంగా పోలీసు డిపార్ట్మెంట్ మేడారంలో పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు.ఆఫీసర్ నుంచి మొదలుకొని కిందిస్థాయి సిబ్బంది వరకు దాదాపు 1000 మందికి ఈ మినీ మేడారంలో బందోబస్తు నిర్వహణకు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.ఈ బందోబస్తు కోసం ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, భూపాలపల్లి జిల్లాల నుంచి సిబ్బంది వచ్చారని అన్నారు. గత జాతర నిర్వహణ అంశాలను దృష్టిలో పెట్టుకొని ఈ మేడారం జాతర బందోబస్తు లో ముఖ్యంగా నాలుగు అంశాలపై దృష్టి సారించామన్నారు.1. ట్రాఫిక్ కంట్రోల్: ట్రాఫిక్ కంట్రోల్ లో భాగంగా సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం డైవర్షన్ పాయింట్లు, పార్కింగ్ సౌకర్యాలను ఏర్పాటు చేశారు. రోడ్లమీద పార్కింగ్ చేయకుండా ఎప్పటికప్పుడు సమీక్షించే విధంగా బైక్ పెట్రోలింగ్ పార్టీలను ఏర్పాటు చేశారు. డ్రోన్ ల ద్వారా, అలాగే కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ట్రాఫిక్ ను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ ఉంటారు. అనుకోని సందర్భంలో ఏదైనా వెహికల్ సమస్య వలన ఎక్కడైనా ట్రాఫిక్ జామ్ అయితే వెంటనే ట్రాఫిక్ జామ్ క్లియర్ చేయడానికి వీలుగా జెసిబిలను, టోయింగ్ వెహికల్స్ ను సిద్ధంగా ఉంచారు. 2. క్రౌడ్ మేనేజ్మెంట్: మేడారంకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. క్యూలైన్లలో, గద్దెల వద్ద బందోబస్తు చేసే సిబ్బంది భక్తులతో సత్ప్రవర్తన కలిగి ఉండాలని, భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని సిబ్బందికి దిశా నిర్దేశం చేయడం జరిగిందన్నారు. 3. క్రైమ్ కంట్రోల్: మేడారం కు వచ్చే భక్తుల రద్దీ దృష్ట్యా ఎటువంటి నేరాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగింది. క్రైమ్ స్టాప్ గద్దెల వద్ద, జంపన్న వాగు పరిసర ప్రాంతాలలో అలాగే క్యూలైన్లలో మఫ్టీలలో తమ విధులు నిర్వహిస్తూ ఉంటారు ఎటువంటి దొంగతనాలు జరగకుండా నిత్యం పహారకాస్తు ఉంటారు. అలాగే పాత నేరస్తుల వివరాలను ప్రతి ఒక్క క్రైమ్ సిబ్బందికి తెలియపరచడం జరిగింది వారిని ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ ఎవరైనా అనుమానితులుగా వ్యవహరిస్తే వెంటనే అదుపులోకి తీసుకునే విధంగా దిశా నిర్దేశం చేయడం జరిగింది. అలాగే పాత నేరస్తులను గుర్తుపట్టే విధంగా ఇన్ఫార్మర్లను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. 4. వివిఐపి సెక్యూరిటీ: మినీ మేడారం జాతర సందర్భంగా వివిఐపీలు దర్శనానికి వచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ శబరిష్ ఐపిఎస్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

## నాణ్యత ప్రమాణాలతో మారేడు గుండ చెరువు పనులు చేపట్టాలి

**మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ సాదశంకర్**

**ములుగు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** మారేడుగొండ చెరువు మరమ్మతుల పనులు పరిశీలించిన మత్యపరిశ్రమిక పాలకవర్గ సభ్యులు పని కాంట్రాక్టర్ తో పనులగురించి నాణ్యత ప్రమాణాలతో పనులు త్వరగా పూర్తి చేయాలని వివరంగా అడిగి తెలుకున్న చైర్మన్ సాధ శంకర్, ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గొండ సారెంగపాని, కార్యదర్శి రెడ్డి, సాంబయ్య, డైరెక్టర్లు ఎద్దు రాజుకుమార్, నరెడ్ల మధుకర్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## ఎన్యుమరేటర్లకు సమగ్ర సర్వే డబ్బులు వెంటనే చెల్లించాలి

**టి.టి.యు ములుగు జిల్లా అధ్యక్షులు ఎండి సర్వర్ అహ్మద్**

**పిఆర్టియు రాష్ట్ర నాయకులు పెండ్యాల సలేంద్రం**





**ములుగు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వే ఎన్యుమరైటర్లకు ఇవ్వాల్సిన డబ్బులను వెంటనే చెల్లించాలని పి ఆర్ టి యు రాష్ట్ర నాయకులు పెండ్యాలసలింద్రం, తెలంగాణ టీచర్స్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షుడు ఎండి సర్వేర్ అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్లు వేరు వేరు ప్రకటనలో అధికారులను డిమాండ్ చేశారు. ఎంతో శ్రమకు ఒర్చి సర్వేను విజయవంతంగా పూర్తి చేసిన ఎన్యుమరేటర్లకు డబ్బులు చెల్లించడం లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే ములుగు జిల్లా సర్వేలో మొదటి స్థానంలో నిలిచినప్ప టికీ ఇంతవరకు వారికి డబ్బులు చెల్లించకపోవడం విచారకంమని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ఎన్యుమరేటర్లకు డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## సర్వోత్తమ్ రెడ్డి కి ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలి



**ములుగు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా వెంకటాపూర్ లో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ భూక్యా జవహర్ లాల్ గారి ఆధ్వర్యంలో మండలంలో ప్రైవేట్,మరియు ప్రభుత్వ ఉపాధ్యాయులను కలిసి శాసన మండలి బిజేపి బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి గారి గెలుపు కోసం ఎన్నికల ప్రచారానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం గారు హాజరు అయి ప్రైవేటు, ప్రభుత్వ ఉపాధ్యాయులను కలిసి రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో టి పి యు ఎస్ బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీచర్స్ ను అభ్యర్థించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం గారు మాట్లాడుతూనిరుద్యోగ, ఉద్యోగ, ప్రైవేట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి,విద్యారంగ సంక్షేమానికి ఉపయోగ పడేలా శాసన మండలిలో పెద్దన్న పాత్ర వహించి సమస్యలు పరిష్కారానికి ముందుండి పోరాడి సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి కి తీసుకెల్లి సమస్యల పరిష్కారం దిశ గా ముందుండే వ్యక్తి పులి సరోత్తం రెడ్డి కావున ఈ నెల 27 వ తారీఖు న జరుగబోయే శాసన మండలి ఎన్నికల్లో నల్లగొండ,ఖమ్మం,వరంగల్ శాసన మండలి ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న పులి సరోత్తం రెడ్డి గారి కి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరినారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు గుగులోతు స్వరూప, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీలమంతుల రవింద్రాచారి, జిల్లా ఉపాధ్యక్షుడు జినుకల కృష్ణాకర్ రావు,కారుపోతుల యాదగిరి,గంగుల రాజ్ కుమార్, కత్తి హరీష్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపురం రైతుల సాగునీటి కష్టాలు

**ప్రభుత్వం నిధులతో పనులు చేపడితె,,**
**అటవీశాఖ బెదిరింపులతో నిలిచిన ప్రాజెక్ట పనులు,**
**వేలాది ఎకరాలు నీళ్ల లేకబీల్లుగ మారె,**
**వేసవి ఎండలకు రైతుల ప్రయ త్నా లు పలించేనా?**





**తాడ్వాయిప్రభాతవార్త(10ఫిబ్రవరి)** మండలంలోని నర్సా పురం రైతులకు సాగునీటి కష్టాలు తప్పడం లేదంటున్నారు. ఊరికిసమీపంలో పెద్దవాడు ప్వహిస్తుంది. నీరంతా వృథాగా పోతుందని రైతులంతా వగునీటికి ఇసుకతో అడ్డంకట్ట కటుకును నీల్లను నిలుపుదల చేసు కున్నారు. ఆనీటిగుంతలో పైపులు వేసిసాగునీటిని పక్కనె సాగుచేసిన మొక్కజోన్నపంటకు నీళ్లను మళ్లించారు. సాగునీళ్లలేక పంట ఎండి పోతుందని బావించి 20 మందిరైతులు పైపుల ద్వార నీటిని పెట్టు కుంటున్నామని, తెలిపారు. ఒక్కొక్క రైతు 2 నుంచి 5 ఎకరాలు మొక్కజొన్న పంట వేశామని తెలిపారు. నీరంతావృధాగా పోతుంది!! రారం వాగుకు చెక్ డ్యామ్ లేక పోవడంతో నీరంతావృధాగ పోతుంది. మా పంటలకు సాగునీరు లేక ఎండి పోతున్నాయని, రైతులు వాపోతున్నారు. మారెక్కల కష్టం తప్పట్టు లెదని రైతులు అంటున్నారు. ఒకనర్స పురం రైతులకె కాదు ఈవాగునీళ్ల పోయెది. కాటాపురం ఓఐలాపురం, పంబాపురం, దామెరవాయి గ్రామాలలోని చెరువుల్లోకి ఈనీల్లు కాలువల ద్వార పోతాయి. పనులుసాగనివ్వని ఫారెస్తు అధికారులు!! నడుస్తున్న పనులను ఫారెస్టు అధికారులు నిలిపివేసినట్లు తెలసింది. కాంట్రాక్టర్ ను అడిగితె ఫారెస్టులో ఉంది. అందుకనె పనులు ఆపాలని అనడంతో నిలిపివేశామన్నారు. ఇదంతారెవిన్యూ భూమని గ్రామస్తులు అన్నారు. ఫారెస్టు అధికారులు ఆపడం ఏమిటని ప్రశ్నిస్తు న్నారు. ఎక్కడ అభివృద్ధి పనిచేపట్టినా అక్కడికి ఫారెస్టు అధికారులు వెల్లడం నిలిపివేయడం భాగమితిమీరి పోతున్నారని ఆరోపిస్తున్నారు. వసూళ్లకు తెగబడ్డారని విమర్స లు వస్తున్నాయి. ఈవాగునీళ్లతోనెనాలుగ గ్రామాల్లో పంటలుసాగు!! రారం వాగునీళ్లతోనె నాలుగు గారామాలలో పంటలు సాగుచేస్తున్నారు. నర్సా పురంరంలో 400 ,ఎకరాలు, కాటాపురంలో 80 ఎకరాలు కాలువనీళ్లతో సాగుబడి, దామెరవాయిలో చెరువులోకి నీళ్లరకవడంతో నిండుతుంది. 80 ఎకరాలు సాగుబడి ఉంది. పంబాపురంలో 150 ఎకరాలు, ఐలాపురంలో మరొక 100 ఎకరాలు సాగుబడి చేస్తున్నారు. కట్టుకాలువ నీళ్లురాకపోతె, పంటలు ఎండిపోతాయని అగ్రామాల రైతులు లబో, దిబోమంటున్నారు. ఇప్పుడు గౌరారం వాగునీళ్లు రావడంలేదు. వాగునుంచి పైపులు వేయాలంటె బాగాఖర్చుతో కూడుకున్నదని, అంతాఆర్తిక స్తోమతలేక పంటలను వదిలేయడం అవుతుందని రైతులు అంటున్నారు. ఎన్నో కుటుంబాలు ఈవ్యవసాయం పైనెఆదార పడ ి జీవిస్తున్నట్లు తెలిపారు. అధికారులుమందడుగు వేస్తె,, గౌరారం వాగునీళ్ల పొలాలకు చేరాలంటె తూములు, షట్టర్, చెక్ డ్యామ్ నిర్మాణం కావాలంటె అధికారులు ఒకఅడుగు ముందుకు వేయాలని రైతులు అంటున్నారు. గట్టిపట్టుదలతొ అయితేనె ఈపనులు సాగేవిధంగా ఉన్నాయని అంటున్నా యంటున్నారు. పనులునిలిచిపోతె నీళ్లన్ని వృధాగాపోతాయి. మళ్లీఎప్పటివలెనె ఉంటుంది. పనులుమంజూరి లేక 1982 నుంచి నీళ్లపారకం లేదని తెలిపారు. 30 ఎండ్లకిందట కాలువల పనులు మంజూరైతె రెండెండ్ల పాటుకాలువల ద్వారనీళ్లు వెల్లినవి. ఆతర్వాత కాలువలు పూడిపోయి నీళ్ల రావడంలేదు. మంత్రిదృష్టికి తీసుకెల్లితె నిధులను మంజూరిచేసారు. కానిపనులు అయిపోవలసినవి. ముందుకు సాగడంలేదు. ఏడాదికాలంగా కాలయాపనలో ఉన్నాయి.

## మినీ మేడారం జాతరకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి.

**జిల్లా అధికారుల సూచనలు భక్తులు పాటించాలన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



ములుగు జిల్లా ప్రభాత వార్త, నేటి బుధవారం మాఘ పూర్ణిమ నుండి ప్రారంభం కానున్న మినీ మేడారం జాతరకు అన్ని ప్రత్యేక ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని, అమ్మవార్లను దర్శించుకునేందుకు వచ్చే భక్తులు జిల్లా అధికారుల సూచనలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్.ఎస్.తాడువాయి మండలం మేడారంలో జరుగనున్న మినీ మేడారం జాతరను పురస్కరించుకొని గత పక్షం రోజుల నుండి పారిశుద్ధ పనులను చేపట్టడం జరిగిందని, ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో భక్తులు జంపన్న వాగులో పుణ్య స్థానాలు ఆచరించడానికి నల్లాలు ఏర్పాటు చేయడం, మహిళలు బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేక గదులను ఏర్పాటు చేశామని అన్నారు. జాతరలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక పోలీసు సిబ్బందిని నియమించడం జరిగిందని, గద్దెల ప్రాంతంలో క్యూలైన్ల వద్ద భక్తులు ఎలాంటి ఇబ్బందుల గురికాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని వివరించారు. ఏటూరు నాగారం మండలం కొండాయి, ఐలాపూర్ గ్రామాలలో జరుగనున్న మినీ మేడారం జాతరకు సైతం ఏర్పాట్లు పూర్తి చేయడంతో పాటు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చిన్నబోయినపల్లి గ్రామం నుండి కొండాయి వరకు, తాడ్వాయి, ఊరటం గ్రామాల నుండి కొండాయి వరకు భక్తులను తరలించడానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారని తెలిపారు. భక్తులు అమ్మవార్లను దర్శించుకొని సంతోషంగా తమ గ్రామాలకు చేరుకోవాలని ఆయన తెలిపారు.

## తీన్మార్ మల్లన్న పై చొప్పదండి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**చొప్పదండి ప్రభాతవార్త** పట్టణంలోని చొప్పదండి పోలీస్ స్టేషన్లో చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న పై ఫిర్యాదు చేశారు ఈ మేరకు చొప్పదండి మండల రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు ఫిర్యాదును ఎస్సై గొల్లపల్లి అనూషకు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గాన్ని వరంగల్ సభలో ఈ నెల రెండు న కించపరిచారని పేర్కొన్నారు రాజ్యాంగ బద్ధంగా ఎమ్మెల్సీగా ఎన్నికై అందరికీ న్యాయం చేయాల్సిన ఆయన రెడ్డి సామాజిక వర్గాన్ని కించపరుస్తూ అవమానాలకు గురి చేస్తారని తెలిపారు తక్షణమే ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో చొప్పదండి మండల జేఏసీ అధ్యక్షులు రూపురెడ్డి స్కైలాబ్ సత్యనారాయణరెడ్డి ఉపాధ్యక్షులు కంకణాల రాజిరెడ్డి గన్ను నరసింహారెడ్డి కార్యదర్శి గుర్రం రవీందర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి నాయకులు వెల్మ రఘుపతి రెడ్డి ముష్కె వెంకట్ రెడ్డి రూపురెడ్డి మనోహర్ రెడ్డి అప్పిడి నవీన్ రెడ్డి రాజిరెడ్డి అంజిరెడ్డి ఎల్లాల సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెంపొందాలి

**చొప్పదండి ప్రభాతవార్త** నేటి విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి ఏఎమ్ఓ అశోక రెడ్డి జి సి డి ఓ కృపారాణి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ నిమ్మల సుధాకర్ అన్నారు ఈ మేరకు విద్యార్థులలో శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తిని పెంచాలని ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ప్రయోగశాల బస్సు ను వారు ప్రారంభించి మాట్లాడారు ఈ బస్సు ప్రయోగశాలలో రోబోటిక్ త్రీ డి ప్రింటింగ్ ఏలాంటి 30 అంశాలపై విద్యార్థులకు నమూనాలను ప్రదర్శించి అవగాహన కల్పించారు సుమారు 600 పైగా విద్యార్థులు ఈ ప్రదర్శనలు ఆసక్తిగా తిలకించి పరిశీలించారు అబ్దుల్ కలాం స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కార్యక్రమం నిర్వాహకులు మధులాష్ తెలిపారు



# ఏటూరునాగారం వార్త

## విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించాలి

**స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ చంద్రశేఖర్**



**ములుగు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** విద్యార్థుల్లో దాగి ఉన్న సామర్థ్యాలను వెలికి తీసి వారిలో సృజనాత్మకతను పెంపొందించేందుకు ఉపాధ్యా యులు కృషి చేయాలని లక్ష్మీదేవి పేట స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ అన్నారు. లక్ష్మీదేవి పేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సూత్రాల రవి పర్యవేక్షణలో విద్యార్థు లకు నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్స వ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అన్ని రంగాలలో ప్రవేశం కలిగేలా చూడడం అభినందనీయమని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల్లో విజ్ఞానం పెంపొందించేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు నిరుపేద కుటుంబాలకు చెందిన వారని ఉత్తమంగా తీర్చిదిద్దితే అభివృద్ధి పథంలో నడుస్తారని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదాన్ని నిజం చేసేందుకు తరగతి గదుల్లో ఉపాధ్యాయులు విద్యార్థులను విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. కలం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి సర్వర్ మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్ని పాఠశాలల్లో చిత్రలేఖనంతో పాటు పలు అంశాల్లో పోటీలు నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహిస్తామని ఆయన పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సబర్డినేట్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు కొత్తపల్లి ఆనందం, సీనియర్ ఉపాధ్యాయులు, కలాం ఫౌండే షన్ వ్యవస్థాపక ఆర్గనైజింగ్ సెక్రటరీ పెండ్యాల సలేంద్రం, ఉపాధ్యాయులుసాంబయ్య, సోనాలికశ్రీవిద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సైన్స్ టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థి

**చొప్పదండి ప్రభాతవార్త** మండల పరిధిలోని ఆర్నకొండ జిల్లా పరిషత్



ఉన్నత పాఠశాల విద్యార్థి సైన్స్ టాలెంట్లో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో స్థానంలో నిలిచారు ఈ మేరకు ఈ మేరకుకరీంనగర్ జిల్లా భౌతికశాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో నేషనల్ సైన్సు దినోత్స వం సందర్భంగా సైన్స్ టాలెంట్ పరీక్షలు జిల్లా కేంద్రం లోని కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్నకొండ విద్యార్థి గడ్డం రామ్ చరణ్ రెడ్డి తృతీయ స్థానంలో నిలిచి జిల్లా విద్యాశాఖ అధికారి సి.హెచ్.వి.ఎస్.జనార్దన్ రావు సర్టిఫికెట్ ప్రధానం చేశారు పాఠశాల లో ఫిజికల్ సైన్సు బోధించి విద్యార్థిని గైడ్ చేసిన ఉపాధ్యాయురాలు బలుమూరి హరిత లను జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్లు కర్ర అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, భౌతిక శాస్త్ర కరీంనగర్ జిల్లా ఫోరం అధ్యక్షుడు ఏ .దామోదర్ , జిల్లా సెక్రెటరీ రామ్ కిరణ్ , ప్రధానోపాధ్యాయుడు చొప్పదండి మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్, పాఠశాల ఇంచార్జ్ హెడ్మాస్టర్ పి.లక్ష్మన్ కుమార్ ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.

# బయ్యారంలో ఇసుక అక్రమ వ్యాపారం

### -అధిక ధరలకు అమ్మకాలు

### -అనుమతులు లేవు

బయ్యారం,ఫిబ్రవరి11,(ప్రభాతవార్త): బయ్యారం మండలంలో ప్రధాన రహదారుల వెంట కొందరు ఇసుక వ్యాపారులు వేరొక ప్రాంతం నుండి జిల్లాల ఎల్లలు దాటుతూ లారీలలో ఇసుక రవాణా చేసి డంపులుగా ఏర్పాటు చేసుకొని అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అటువంటి వారిపై అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో పలువురు విమర్శిస్తున్నారు. అంతా మా ఇష్టం ఇసుక డంపులు చేసుకుంటాం దాన్ని తిరిగి అమ్ముకుంటాం అడిగే ధైర్యం ఎవరికి ఉందంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ యదేచ్చగా వారి వ్యాపారాలను మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది. ఇసుక డంపులు



చేసుకొని అక్రమార్కులు ట్రాక్టర్ల సహాయంతో టన్నుకు 1400 నుండి 1600వరకు గృహ నిర్మాణదారులకు విక్రయాలు కొనసాగిస్తున్నారు. మండలంలోని బయ్యారం, కొత్తపేట, గంధంపల్లి, జగ్గుతండా తదితర ప్రాంతాల్లో ఇసుక డంపులను యదెచ్చగా ఏర్పాటు చేసుకొని మండల రెవెన్యూ, పోలీస్, మైనింగ్, పంచాయతీ, అటవీ, ఇరిగేషన్ శాఖ అధికారుల కనుసన్నల్లో ఈ వ్యవహారం గుట్టుచప్పుడు కాకుండ కొనసాగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక డంపులను గుర్తించి వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, టెండర్ విధానం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే విధంగా చూడాలని పలువురు కోరుతున్నారు. దీనిపై ఎస్ఐ తిరుపతిని వివరణ కోరగా మండలంలో ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేసినా, డంపులు చేసి విక్రయాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## మినిమేడారానికి ప్రత్యేకభద్రత

### భారీగ పోలీసుల మోహరింపు

### కమాండ్ కంట్రోల్ ద్వార పర్య వేక్షన

### మోబైల్ టీమ్ లఏర్పాటు ఉంది

### సమీక్షలో ఎస్పీ శబరీష్ వెల్లడి

తాడ్వాయి(ప్రభాతవార్త(11ఫిబ్రవరి)




మినిమేడారానికి ప్రత్యేక భద్రత ఉంటుందని ఎస్పీ శబరీష్ అన్నారు. మేడారంలో పర్యటించారు. జాతరపరిసరాలు పరిశీలించారు, అనంతరం పోలీసు అధికారులతో సమీక్షను నిర్వహించారు. ఉమ్మడివరంగల్ జిల్లాలనుంచి పోలీసు అధికారులను పిలిపించి జాతరబందోబస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు ఎనిమిది కౌంట్ పాయింట్లు ఉంటాయి. ఇందులో డి ఎస్పీ స్తాయి అధికారి, ఎనుమిది మంది సర్కిల్ కేడర్, మిగతాసిబ్బంది ఉంటారు. ఈవిదంగా జాతరప్రాంతాలలో పోలీసులు విధులు నిర్వహిస్తారు.అన్నరూట్లని కమండ్ కంట్రోల్ నుంచిపర్యవేక్షన చేస్తారు ఎలాంటిలోటు పాట్లు జరుగకుండా చూస్తారు..భక్తులకు ట్రాపిక్ సమస్యరానివ్వ కుండా మొబైల్ టీమ్ లుపర్యవేక్షణ చేస్తుంటారు. ఏటూరు నాగారం ఏ.ఎస్పి,ములుగు డి ఎస్పిలు, జిల్లా ఎస్పి కూడ దేగకళ్లతొ నిఘానేత్రాన్ని పెంచుతారన్నారు. ప్రతొకసిబ్బంది, అధికారి నిబద్దతతొ పనిచేస్తారన్నారు.భక్తులకు భద్రత కల్పించడమె లక్ష్యంగా పోలీసుల సేవలు ఉంటాయన్నారు. ఈసారిజరిగే మినిమేడారం ఓమాదిరిగా ఉంటుంది. అందరు ఆశ్చర్యపోయెవిధంగా పోలీసుల సేవలు ఉంటాయి. అందుకోసమె భారీగా పోలీసులు సేవలను వినియోగించడం జరిగిందని తెలిపారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీలలో విద్యార్థుల ప్రతిభ

ప్రభాత వార్త ఏటూరు నాగారం:



ఖమ్మం జిల్లా సత్తుపల్లి లో నిర్వహించిన జాతీయ స్థాయి ఓపెన్ కరాటే పోటీలో ఏటూరునాగారం కరాటే అకాడమీ కి చెందిన విద్యార్థులు చక్కని ప్రతిభ కనబర్చారని కోచ్ ఎండి హుస్సేన్ తెలిపారు. ఊరుగొండ అఖిలేష్ కుమార్, చరణ్ చంద్ర లు బంగారు పథకం, కైవసం చేసుకు న్నారని సమీర్ సిల్వర్ మెడల్, విశాల్ సాయి సబ్ జూనియర్ గ్రాండ్ ఛాపియన్ గా నిలిచార న్నారు విజేతలను ములుగు జిల్లా కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అభినందించారు.

## మేడారం వచ్చే భక్తులకు రూట్ మ్యాప్

### ఏదైనా ఇబ్బంది కలిగితే పోలీసుల సహాయం పొందండి

### జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపిఎస్

ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త



నేటినుండి ములుగు జిల్లాలో జరగబోతున్న మేడారం మినీ జాతరకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, వేరు వేరు మార్గాలలో వచ్చే భక్తులు మేడారం వచ్చి దర్శనం చేసుకొని తిరుగు ప్రయాణానికి సంబంధించి రోడ్డు మార్గాలను, భక్తులకు అర్ధమయ్యే విధంగా రూట్ లను పొందుపరచడం జరిగిందిరూట్ 1: హైదరాబాద్ వరంగల్ నుండి వచ్చే భక్తులు పస్ర, వెంగలాపూర్, నార్లాపూర్, కొత్తూరు మీదుగా, జంపన్న వాగు, హరిత జంక్షన్ ద్వారా ఐటీడీఏ వెనుక వైపు , ఎదురుకొల్లు గుడి ప్రక్కన పార్కింగ్ కలదు. అలాగే హరిత హోటల్, ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎదురుగా పార్కింగ్ కలదు. అక్కడ పార్కింగ్ చేసుకొని దర్శనం అనంతరం వీరు అందరికి తిరుగు ప్రయాణంలో హరిత వై జంక్షన్, ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఆర్టీసీ బస్టాండ్, ఎలుబాక గ్రామం మీదుగా చింతల్ క్రాస్ రోడ్డు వద్ద నుండి ఎడమవైపు వెళ్లగలరు.రూట్ 2: భూపాలపల్లి, కరీంనగర్ మీదుగా వచ్చే భక్తులు నార్లాపూర్, కొత్తూరు జంపన్న వాగు, హరిత జంక్షన్ ద్వారా ఐటీడీఏ వెనుక వైపు , ఎదురుకొల్లు గుడి ప్రక్కన పార్కింగ్ కలదు. అలాగే హరిత హోటల్, ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎదురుగా పార్కింగ్ కలదు. అక్కడ పార్కింగ్ చేసుకొని దర్శనం అనంతరం వీరు అందరికి తిరుగు ప్రయాణంలో హరిత వై జంక్షన్, ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఆర్టీసీ బస్టాండ్, ఎలుబాక గ్రామం మీదుగా చింతల్ క్రాస్ రోడ్డు వద్ద నుండి కూడి వైపు వెళ్లగలరు.రూట్ 3: భద్రాద్రి కొత్తగూడెం, చత్తీస్గడ్, ఏటూరు నాగారం వైపు నుండి వచ్చే భక్తులు తాడ్వాయి ఆర్చి మీదుగా మేడారం శ్రీరామ్ సాగర్ చెరువు ప్రక్క నుండి వివిపి పార్కింగ్ చేసుకొనగలరు.తిరిగి అదే రూట్ లో వెనుకకు వెళ్లగలరు. రూట్ 4 : హైదరాబాద్, వరంగల్ నుండి ఆర్టీసీ లో వచ్చే భక్తులు పస్రా, తాడ్వాయి మీదుగా ఆర్టీసీ బస్ స్టాండ్ చేరుకోగలరు. భూపాలపల్లి, కరీంనగర్ నుండి ఆర్టీసీ బస్లో వచ్చే భక్తులు నార్లపూర్, చింతల్, ఎలుబాక మీదుగా ఆర్టీసీ బస్ స్టాండ్ చేరుకోగలరు. తిరిగి అదే రూట్ లో వెనుకకు వెళ్లగలరు.వివిఐపి పార్కింగ్ కి నేరుగా వెళ్లాలి అనుకునే భక్తులు పస్రా, తాడువాయి మీదుగా శ్రీరామ్ సాగర్ చెరువు ప్రక్క నుండి వివిఐపి పార్కింగ్ చేసుకొనగలరు. తిరిగి అదే రూట్ లో వెనుకకు వెళ్లగలరు.మేడారం వచ్చే భక్తులు ఎవరు కూడా త్రాగి వాహనం నడపకూడదని విజ్ఞప్తి చేస్తున్నాము. అలాగే జంపన్న వాగు వద్ద పార్కింగ్ స్థలం తక్కువగా ఉన్నందున జంపన్న వాగు ఆర్చ్ దాటిన తర్వాత కొత్తూరు వైపు వెళ్లే కట్టపై మరియు రెడ్డిగూడెం వైపు వెళ్లే కట్టపై క్రమ పద్ధతిలో వాహనాలను పార్కింగ్ చేయగలరు. జంపన్న వాగు బ్రిడ్జిపై పార్కింగ్ చేసి భక్తులకు అసౌకర్యం కలిగించకూడదు. భక్తుల సౌకర్యార్థం ఎక్కడికక్కడ ఫ్లెక్సీల ద్వారా రూట్ మ్యాప్ లు ఏర్పాటు చేయబడినవి. అలాగే ఏదైనా సమస్య తలెత్తితే మేడారం బందోబస్తులో ఉన్నటువంటి పోలీసుల సహాయం పొందగలరు.

## ఇసుక ర్యాంపును ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డీఓ,ఏఎస్పి,పిఓ

ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త



తెలంగాణ రాష్ట్రంలో ఇసుక నూతన పాలసీ విధానం అమలకు అడుగులు పడుతున్నాయా అనే సంకేతాలు కనబడుతున్నాయి. ఇసుక అక్రమాలకు చెక్ పెట్టి ప్రభుత్వ ఆదాయాన్ని గణనీయంగా పెంచాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలను ఆచరణలో పెట్టడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ములుగు జిల్లాలో ఉన్న ఇసుక క్వారీలలో జిల్లా అధికారులు ఆకస్మిక తనిఖీ చేపట్టడం ఇసుక అక్రమార్కుల గుండెల్లో దడపుట్టించాయి. మంగళవారం ఆర్డీవో వెంకటేశ్వర్లు ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, టి.జి.ఎండిసి పి.ఓ. శ్రీకాంత్ మంగపేట మండలం కత్తి గూడెం ఇసుక క్వారీ, వెంకటాపురం మండలం చొక్కాల విఆర్ కె పురం క్వారీలలో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ర్యాంపు నిర్వహణ రికార్డులను తనిఖీలు చేశారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఇసుక ర్యాంపు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండలం తహసిల్దార్ తోట రవీందర్, డిప్యూటీ తాసిల్దార్ మల్లేశ్వరరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వెంకటాపురం మండల తహసిల్దార్ లక్ష్మీ రాజయ్య, టిఎస్ఎండిసి సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతిలో 100 ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా ప్రభాతవార్త,

పదవ తరగతిలో 100 ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం కలెక్టర్ తన ఛాంబర్ లో జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని తో కలిసి మండల విద్యాశాఖ అధికారులతో పదవ తరగతి వార్షిక పరీక్షలకు సన్నద్ధత పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లా పదవ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించుట కోసం మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని అన్నారు.మండల విద్యాశాఖ అధికారులు ప్రతిరోజు వారి పరిధిలోని రెండు పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో సంభాషించి చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిని ప్రోత్సహించాలని అన్నారు. ప్రతి పాఠశాల వారీగా చదువులో వెనుకబడిన విద్యార్థుల వివరాలు మండల విద్యాశాఖ అధికారుల దగ్గర ఉండాలని, విద్యార్థుల తల్లిదండ్రులతో సమీక్షా సమావేశం నిర్వహించి విద్యార్థుల స్థాయిని తెలిపి మార్చిలో వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థులను ఇంటి వద్ద కూడా చదివించుటకు ప్రోత్సహించాలని అన్నారు. ఇప్పటివరకు చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం ఉపాధ్యాయులు ఏ చర్యలు తీసుకున్నారో ఎంఈఓ లు పరిశీలించి చదువులో వెనుకబడిన విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకునేలా ప్రోత్సహించాలని అన్నారు. జిల్లా విద్యాశాఖ, జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు నుండి అందజేయబడినటువంటి 40 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను ప్రతి ఒక్కరు విధిగా అమలు చేస్తూ ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని సూచించారు.అదేవిధంగా విద్యార్థులకి చదువు యొక్క ఆవశ్యకతను తెలుపుతూనే ఒకవేళ ఫెయిల్ అయినంత మాత్రాన విద్యార్థులు ఎలాంటి తొందరపాటు తప్పు నిర్ణయాలు తీసుకోకుండా జీవితం యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు ఉపాధ్యాయులు,మండల విద్యాశాఖ అధికారులు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని, జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి ఈ సూర్యనారాయణ,ఏసిజిఈ అప్పని జయదేవ్, జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# మహిళా సంఘాలకు వరం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**

**రోటీ మేకింగ్ యూనిట్ ను ఆకస్మికంగా తనిఖీ....**

**మహిళా సంఘాలు అవకాశాల్ని సద్వినియోగంచేసుకోవాలి**

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

మహిళా సంఘాలు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు సద్వినియోగం చేసుకొని ఆర్థిక వృద్ధి సాధించాలని ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు సహకారం అందిస్తామని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే స్పష్టం



అన్నారు.ఇందిరా మహిళా శక్తి పథకం లో భాగంగా హనుమకొండ సుబేదారి ఫారెస్ట్ ఆఫీసు ప్రాంతంలో మెప్మా వారి సహకారంతో ఏర్పాటు చేసిన లహరి చపాతి మేకింగ్ యూనిట్ ను కమిషనర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి నిర్వహిస్తున్న తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఓం శ్రీ భద్రకాళి గ్రూపు కు చెందిన సభ్యురాళ్ల విన్నపం మేరకు చపాతి తయారీ యూనిట్ ఏర్పాటు కు మెప్మా నుండి ఆర్థిక సహాయం అందజేసి సహకరించడం జరిగిందని, వినియోగదారుల అవసరాలను దృష్టి లో ఉంచుకొని యూనిట్ విస్తరించుకొదలిస్తే అందుకు కావలసిన ఆర్థిక సహాయాన్ని బల్దియా అందిస్తుందని, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు కు ముందుకు వచ్చే ఔత్సాహిక ఎస్ హెచ్ జీ లను ప్రోత్సహిస్తూ సబ్సిడీలు దక్కేలా లోన్ లను అందజేస్తూ సహకరించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రాజేశ్వర్, టి ఎం సి రమేష్, కమ్యూనిటీ ఆర్గనైజర్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# 13 న ఓరియంటేషన్ కార్యక్రమాన్ని వీక్షించాలి !

**హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి**

*ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం) ఫిబ్రవరి11 :*

ఈనెల గురువారం ఫిబ్రవరి 13వ తేదీ ఉ.11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు టీ సాట్ నిపుణ ఛానల్ యందు తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి ద్వారా 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు గల వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు రాష్ట్రీయ ఆవిష్కార్ సప్తాహ్ 2025 కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం, నీటి సంరక్షణ అంశంపై ప్రత్యక్ష ప్రసారం ఉంటుందని హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి డి.వాసంతి మరియు జిల్లా సైన్స్ అధికారి ఎస్.శ్రీనివాస స్వామి, ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ విద్యా శిక్షణ పరిశోధన మండలి న్యూఢిల్లీ వారు రూపొందించిన రాష్ట్రీయ ఆవిష్కార్ సప్తాహ్ 202425 కార్యక్రమంలో భాగంగా తొలివిడత గత సంవత్సరం జూలై ఆగస్ట్ నెలలో "ఏక్ పేడ్ మాకే నామ్" అనే శీర్షికపై పాఠశాలల విద్యార్థులు మొక్కలు నాటి వారి మాతృమూర్తుల పేర్లను మొక్కలకు పెట్టె కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అట్టి కార్యక్రమానికి కొనసాగింపుగా నీటి వనరుల





సంరక్షణ పై ప్రజలను జాగృతం చేసే వివిధ కార్యక్రమాల నిర్వహణ ఉద్దేశంగా రెండవ విడత కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లాలోని ప్రతి మండలం నుండి మూడు పాఠశాలలను కార్యక్రమాలకు ఎంపిక చేయడం జరిగింది. రాష్ట్రీయ ఆవిష్కార్ సప్తాహ్ పథకం ద్వారా ఉన్నత, సెకండరీ పాఠశాలల విద్యార్థులు విజ్ఞాన శాస్త్ర ప్రయోగాలు నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడంతోపాటు ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తూ సహజ వనరులను సంరక్షించడం పట్ల దృష్టి సారించేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. ఎన్. జి.సి., ఎక్కువ క్లబ్, కిచెన్ గార్డెన్, వ్యర్థం నుంచి అర్థం, హరితహారం వంటి కార్యక్రమాలను నిర్వహించిన పాఠశాలల నుండి 39 పాఠశాలలను ఎంపిక చేయడం జరిగింది.వీటితోపాటు ఆసక్తి కలిగిన ఇతర పాఠశాలలు కూడా స్వచ్ఛందంగా ఇట్టి కార్యక్రమాలను నిర్వహించడం కోసం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని వీక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నీటి వనరులను సర్వే చేసి వాటి అభివృద్ధిని పరిరక్షణను గుర్తించడం, ఇంకుడు గుంతల నిర్మాణం, నీటి నిలువ విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహించి నివేదికలను ఛాయాచిత్రాలతోపాటు సంబంధిత వెబ్సైట్ ద్వారా అప్లోడ్ చేయడం జరుగుతుంది. అలాగే ఎస్.సి. ఈ.ఆర్. టి, హైదరాబాద్ వారికి కూడా గూగుల్ ఫారం ద్వారా విద్యార్థులు మరియు గైడ్ ఉపాధ్యాయులు వేరువేరుగా పంపించాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమం వల్ల భూగర్భ జలాల పరిరక్షణపై విద్యార్థులకు చక్కని అవగాహన తోపాటు నీటి ఎద్దడి ఏర్పడకుండా ప్రజలను చైతన్యపరిచే అవకాశం లభిస్తుందని జిల్లా సైన్స్ అధికారి ఎస్.శ్రీనివాస స్వామి తెలిపారు.

# మినీ మేడారం జాతరకు ఆర్టీసీ స్పెషల్ బస్సులు

**ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను**

*హన్మకొండ ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వరంగల్ రీజియన్ మినీ మేడారం జాతరకు స్పెషల్ బస్సులు వేసామని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఒక ప్రకటనలో తెలియజేశారు. వాటి వివరాలు తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతర ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది అని భక్తులందరూ సమ్మక్క సారలమ్మ దేవతలను దర్శించుకుని వారి మొక్కులను సమర్పించుకుంటారు. మహా మేడారం జరిగిన తర్వాత సంవత్సరం ఆదివాసీలు వనదేవతల పండగ నిర్వహించుకుంటారు. ఈ పండగే మినీ మేడారం గా ప్రసిద్ధి చెందింది. ఈ సంవత్సరం ఫిబ్రవరి 12, 13, 14 వ తేదీలలో శ్రీ సమ్మక్క సారలమ్మ మినీ మేడారం జాతర జరుగుతున్న సందర్భంగా వరంగల్ రీజియన్ భక్తుల సౌకర్యార్థం హన్మకొండ నుంచి మేడారంకు ప్రత్యేక బస్సులు నడపడం జరుగుతుంది. ఉదయం 6 గంటల నుంచి భక్తుల రద్దీకి అనుగుణంగా మేడారంకు బస్సులు నడప బడతాయని. ఈ మేడారం ప్రత్యేక బస్సుల ఆపరేషన్ నిర్వహణకై హనుమకొండ బస్టాండ్ లో మరియు మేడారం బస్టాండ్ లో ఆర్టీసీ అధికారులు 24 గంటలు ప్రయాణికుల సేవల కొరకై అందుబాటులో ఉండడం జరుగుతుంది అని అన్నారు. అన్ని ఎక్స్ప్రెస్ మరియు పల్లెవేలుగు బస్సులలో మహిళలకు మరియు ఆడపిల్లలకు మహాలక్ష్మి పథకము వర్తిస్తుంది అని ఉచిత ప్రయాణానికి అనుమతించబడును అని అన్నారు. కావున మేడారం జాతరకు వెళ్ళు భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని సురక్షితంగా వారి మొక్కలను తీర్చుకోగలరు అని అన్నారు. మినీమేడారం జాతరకి నడపబడే బస్సుల చార్జీల వివరాలు

1. ఎక్స్ప్రెస్ పెద్దలకు :
రూ.200 ( పెద్దలకు) రూ. 110 ( పిల్లలకు)
2. ఈ ఎక్స్ప్రెస్ ఎలక్ట్రికల్ బస్సు :
రూ. 210 ( పెద్దలకు) రూ. 120 ( పిల్లలకు)

అని తెలియజేశారు కాబట్టి మేడారం వెళ్ళు భక్తులందరూ ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను మేడారం వెళ్లి భక్తులను కోరారు.

# పన్నుల వసూళ్ల లో పురోగతి అవసరం

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**

**ఈ సేవా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్**

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*



పన్నుల వసూళ్ల లో పురోగతి సాధించవలసిన అవసరం ఉందని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అభిప్రాయపడ్డారు. బల్దియా పరిధి నక్కల గుట్ట సర్కిల్ కార్యాలయం లో గల సి ఎస్ సి సెంటర్ , ఈసేవా కేంద్రాన్ని కమిషనర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రోజు వారిగా పన్ను వసూళ్ల తీరు ను సిబ్బందిని అడిగి తెలుసుకొని నిర్వహిస్తున్న పన్ను వసూళ్ల నమోదు రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ఆర్థిక సం.ముగింపు దశకు చేరుకునే తరుణం లో పన్ను వసూళ్ల లో.వేగం పెంచి నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకోవాలని, వినియోగదారులకు పన్ను చెల్లింపు సంబంధిత రసీదు అందజేయాలని ఇందుకోసం ప్రింటర్ ఏర్పాటు చేసుకోవడం తో పాటు రిజిస్టర్ లో నమోదు తప్పనిసరి అని, నెల వారి వసూళ్ల సంబంద రికార్డు నిర్వహించాలని సూచించిన కమిషనర్ ప్రజల అవగాహన కోసం పన్నులు చెల్లించాలని కోరుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లను కమిషనర్ పరిశీలించారు. డిప్యూటీ కమిషనర్ జి,రవీందర్ పాల్గొన్నారు.

# పదోన్నతితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

*వరంగల్ క్రైమ్ , ప్రభాత వార్త*



విధి నిర్వహణలో పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝ అన్నారు. ముగ్గురు పోలీస్ అధికారులకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లలో ఏ. ఎస్. ఐగా విధులు ఎస్. ఐలు పదోన్నతి పొందిన సంపత్, యాదగిరి, విజయ్ కుమార్ లు మంగళవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ మార్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన పోలీస్ అధికారులతో మాట్లాడుతూ వీలైంత వరకు ప్రజలకు న్యాయం అందించేందుకు కృషి చేయాలని, పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలు బంగం కలిగించే రీతిలో వ్యహరించవద్దని పదోన్నతులతోపాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని వాటిని నిర్వర్తించాలని కోరారు.

# ఒంటిమామిడిపల్లి గ్రామంలో మొక్కజొన్న మెగా హార్వెస్ట్ డే క్షేత్రస్థాయి ప్రదర్శన

*ఫిబ్రవరి 11, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*

మండలంలోని ఒంటిమామిడిపల్లి గ్రామంలో మామిండ్ల రాజు రైతు చేనులో యుపిఎల్ అడ్వాంటా సీడ్స్ శితిది 741 మొక్కజొ న్న మెగా హార్వెస్ట్ డే క్షేత్ర స్థాయి ప్రదర్శన నిర్వహించారు. ఈ కా ర్యక్రమంలో రైతుల ముందు ఒక గుంట లో వచ్చే దిగుబడి కంకులు పట్టించి ప్రత్యక్షంగా చూపించారు. ఈ హార్వెస్ట్ డేలో కంపెనీ ప్రతిని ధులు ఒక ఎకరానికి 42.5 క్వింటాళ్ల దిగుబడిని చూపించారు.ఈ సంద ర్భంగా రైతు మాట్లాడుతూ ఈ మొక్కజొన్న అధిక వర్షాలకు దెబ్బతిన కుండా చేను ఎత్తు తక్కువ పెరిగి కిందపడకుండా వుందని, గింజ నారింజ రంగులో ఉందని మార్కెట్ లో మిగతా రకాలతో పోల్చుకుంటే రే టు ఎక్కువ పడే అవకాశం ఉందని అన్నారు. బెండు సన్నంగా ఉండి చేను మొత్తం కంకులు ఒకే తీరు వుందని,ఎకరానికి 42.5 క్వింటాల్ దిగుబడి రావడం సంతోషంగా వుందని రైతు హర్షం వ్యక్తం చేశారు. ఈ యాసంగి, వర్షాకాలం పీఏసీ 741 హైబ్రిడ్ మొక్కజొన్న రైతులు వేసుకోవాలని కంపెనీ ప్రతినిధులు సూచించారు. అడ్వంట డిస్టిబ్యూటర్ భారత్ సీడ్స్ కంపెనీ , టీఎస్ఎం.బి ప్రవీణ్ గౌడ్ పాల్గొన్నారు.

# అద్దంకి దయాకర్‌కు సముచితస్థానం లభించాలి

## – సమ్మక్క సారలమ్మకు మొక్కులు



**జనగామ, ఫిబ్రవరి ॥ ప్రభాతవార్త :** అద్దంకి దయాకర్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో సముచిత స్థాయిలో పదవి రావాలని సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్నట్లు మాల మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాటికుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి అధికార ప్రతినిధిగా, ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా, కాంగ్రెస్ గొంతుగా పనిచేస్తున్నా డన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడి సంవత్సరం దాటిన నేటి వరకు అద్దంకి దయాకర్ కొరకు రాష్ట్ర ప్రభుత్వంలో నేటి వరకు కీలక బాధ్యతలు అప్పగించలేదని, ఈ విషయం కాంగ్రెస్ పార్టీ అభిమానుల్లో, కాంగ్రెస్ కార్యకర్తల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నదన్నారు. ఒకదశలో కష్టపడి పనిచేసే కాంగ్రెస్ నాయకత్వానికి ఈ ప్రభుత్వంలో సముచితస్థాయి దక్కడం లేదా అన్నది కూడా కొంతచర్చ జరుగుతున్నదని, ఇప్పటికైనా కాంగ్రెస్‌పార్టీ అధిష్టానం తక్షణం స్పందించి విద్యాధికుడు, దళిత నాయకుడైన కాంగ్రెస్ గొంతు అద్దంకి దయాకర్‌కు రాష్ట్ర ప్రభుత్వంలో కీలక బాధ్యతలతో కూడిన పదవి రావాలని మెజార్టీ కాంగ్రెస్ అభిమానులు కోరుకుంటున్నారని తెలిపారు. గత 15 సంవత్సరాలకు పైగా అద్దంకి దయాకర్ గారితో నాకున్న అనుబంధంతో అద్దంకి దయాకర్‌కు రాష్ట్రంలో త్వరలో జరగబోయే పదవుల పందెంలో అతనికి కీలక పదవి రావాలని కోరుకుంటూ సమ్మక్క సారలమ్మను దర్శించుకోవడం జరిగిందన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు వెంటనే స్పందించి అద్దంకి దయాకర్‌కు సముచితస్థాయి పదవి ఇవ్వాలని ఆశిస్తున్నానని తెలిపారు.

# కాంగ్రెస్‌పార్టీ మండల కమిటీ విస్తరణ



**బచ్చన్నపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాలమేరకు బచ్చన్నపేట కాంగ్రెస్‌పార్టీ మండలఅధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండలకమిటీని పూర్తిస్థాయిలో ప్రకటించారు. కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షునిగా నూకల బాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అల్వాలఎల్లయ్య, ఉపాధ్యక్షులుగా బానే రాజేష్, చెవిటి ఆనందం, గార్లపాటి మహిపాల్ రెడ్డి, మట్టి బాలరాజు, ఆరేళ్ల భాస్కర్, నీలా రమేష్, కోశాధికారిగా మేకల ఉపేందర్‌రెడ్డి, కార్యదర్శులుగా బొమ్మన రాజయ్య గౌడ్, బడెపోలు శ్రీనివాస్ రెడ్డి, చిక్కుడు కృష్ణ, పి కనకసేనారెడ్డి, దేవుని ఎల్లారెడ్డి, రాగుల యాదిరెడ్డి, జ్యోతిభాస్కర్, దాచేపల్లి రాజయ్య, తాతిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ముఖ్య సలహాదారుగా బండ కింది హరిబాబుగౌడ్, కేమిడి అమృతరెడ్డి, మాసాపేట రవీందర్‌రెడ్డి, ఎండి.గౌస్, ప్రచార కార్యదర్శులుగా రంగు అశోక్ గౌడ్, జంగిలిస్వామి, సహాయక కార్యదర్శులుగా పస్తం పోచయ్య, రాపాక కనకయ్య, కందుకూరి సందీప్, లక్కర్స్ వెంకటేశ్వర్లు, తలారి బాలనరసయ్య, పంది పెల్లినర్సిరెడ్డి, కమిటీ సభ్యులుగా పిట్టల శ్రీనివాస్, గొడుగు నర్సింహులు, ఇమ్మడి భూపాల్‌రెడ్డి, పరదే సత్తయ్య, ఎండి యాకుబ్ పాషా, నర్మెట చంద్రమోళిగౌడ్, దొంతుల సత్యనారాయణ, మునిగడప ఇంద్రయ్య, మానుపాటి కృష్ణ, సోషల్ మీడియా మండల కన్వీనర్‌గా కొన్కకనకరాజులను నియమించినట్లు తెలిపారు.

జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం

# మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్‌ను కలిసిన మనోజ్‌రెడ్డి

**చిల్పూర్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :**





చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి బియర్స్ పార్టీ నియోజకవర్గ కోర్డేటర్‌పై అక్రమ కేసులో అరెస్ట్ అయ్యి జనగామ సబ్ జైల్లో 15రోజులు ఉండి సోమవారం రోజున బెయిల్ పై విడుదలైన కేశిరెడ్డి మనోజ్ రెడ్డి మంగళవారం భారత రాష్ట్రసమితి పార్టీఅధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లను స్టేషన్‌ఘనపూర్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆధ్వర్యంలో వారినిమర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, జోగినపల్లి సంతోష్‌కుమార్, డా.తాటి కొండ రాజయ్య, జనగామ జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఎడ్ల మధుసూదన్‌రెడ్డి ఆర్థికసాయం

**బచ్చన్నపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :**



మృతురాలి కుటుంబానికి ఎడ్ల మదుసూదన్‌రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. మంగళవారం గంగాపురం గ్రామానికి చెందిన బందారం లక్మి అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని ఎడ్ల మదుసూదన్‌రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. గంగాపురం గ్రామంలో ఏ కుటుంబానికి ఆపదాలో వచ్చినప్పుడు నేను ముందుండి ఆదుకుంటానని గంగాపూరం గ్రామప్రజలకు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పిట్టల నర్సింహులు, జిల్లా నాయకుడు జిల్లెల దయకర్‌రెడ్డి , ప్రభాకర్‌రెడ్డి, గాల్‌రెడ్డి, జ్యోతి ఉమపతి, ధనుంజయ, శామ్ కుమార్, జలేందర్‌రెడ్డి, నజీర్, నర్సమ్మ, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీబుగులు వేంకటేశ్వరస్వామికి అష్టదల పాదపద్మారాధన పూజ



**చిల్పూర్, ఫిబ్రవరి ॥ ప్రభాతవార్త :** చిల్పూర్ మండలకేంద్రంలో అత్యంత ప్రసిద్ధి గాంచిన శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం పురస్కరించుకుని స్వామివారికి అష్టదళ పాద పద్మారాధన పూజను బంగారు పద్మాలతో అంగరంగ వైభవంగా అర్చకులు నిర్వహించారు. ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేకపూజలకు వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. అదేవిధంగా ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు–కిరణ్మయి దంపతులు ప్రత్యేకపూజలు చేశారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కె.మోహన్, అర్చకులు బి.రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టిఇసుక రవాణాపై తాహసిల్దార్ ఉక్కుపాదం

**రఘునాథపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :**



అక్రమ మట్టిఇసుక రవాణాపై రఘునాథపల్లి తాహసిల్దార్ ఉక్కుపాదం మోపారు. జనగామ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రఘునాథపల్లి మండలంలో ఎక్కడికక్కడే తనిఖీలు చేపడుతూ అక్రమార్కులకు గుండెల్లో పరుగులు పెట్టిస్తున్నారు. మండలకేంద్రంలోని వెల్ది, ఖిలాషాపూర్, ఎల్లారెడ్డిగూడెం, రఘునాథపల్లి, కోమళ్ల, శివాజీనగర్ వాగుల నుంచి ఇసుక, గుట్టల నుండి మట్టి ఎలాంటి అనుమతులు లేకుండా రవాణాకు పాల్పడుతున్నారని విషయం తెలుసుకున్న రఘునాథపల్లి తాహసిల్దార్ ఎండి.మోసిన్ ముస్తభా రంగంలోకి దిగి సోమవారం రాత్రి రెండు ఇసుక ట్రాక్టర్లను, మంగళవారం అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు టిప్పర్లను, జెసిబిని పట్టుకొని ఎస్ఐ నరేష్‌కు అప్పగించారు. ఎవరైనా అక్రమంగా ఇసుక,మట్టి రవాణాచేసినట్లయితే కఠిన చర్యలు ఉంటాయనిఎస్సై నరేష్ హెచ్చరించారు.

– జనగామ డిసిపి రాజమహేంద్రనాయక్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇసుక లభ్యత ఉండాలనే ఉద్దేశంతో స్టేషన్ఘన్పూర్ ఏసీపీ భీమాశర్మ,రఘునాథపల్లి ఎస్సై డి.నరేష్ సంయుక్తంగా రఘునాథపల్లి మండలంలోని వాగులవద్ద అక్రమంగా ఇసుకను రవాణా చేయకుండా జేసీబీతో కాలువలను తవ్వించి ఇసుకరాలను అడ్డుకట్ట వేశారు.

# శివాలయాన్ని దర్శించుకున్న కొమ్మూరి

**నర్మెట, ఫిబ్రవరి ॥ ప్రభాతవార్త :** నర్మెట మండలకేంద్రంలో నూతనంగా నిర్మించిన శివాలయాన్ని డిసిసీ అధ్యక్షుడు కొమ్మూరిప్రతాపరెడ్డి మంగళవారం దర్శించుకుని విగ్రహాలపై జలాభిషేకం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి పండితులు ఆశీర్వచనం చేసి ఫలాలు అందించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజు, ఆలయ కమిటీ చైర్మన్ గంగ నరసింహారెడ్డి, జంగిటి అంజయ్య, గంగం పాపిరెడ్డి, గూడచారి మల్లారెడ్డి, ప్రజ్ఞాపూర్ శ్రీధర్, నర్మెట్ట తరిగొప్పుల కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షులు రాజబైన లక్ష్మీనారాయణ, వగలబోయిన యాదగిరి, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఇష్టంతో చదివి లక్ష్యాలను చేరుకోవాలి

## – జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా



**నర్మెట, ఫిబ్రవరి ॥ ప్రభాతవార్త :** విద్యార్థులు ఇష్టంతో చదివి లక్ష్యాలను చేరుకోవాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. నర్మెట మండల కేంద్రం లోని వినాయకగార్డెన్స్‌లో మంగళవారం ఎంఈఓ మడిపల్లి ఐలయ్య ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన పదవ తరగతి విద్యార్థుల ఓరియంటేషన్ కార్య క్రమానికి హాజరైన ఆయన మాట్లాడారు. సమయానికి నిద్ర, మంచిఆహారం, తగినంత నీరు తీసుకోవడం అంటే ఆరోగ్య సూత్రాలు తప్పనిసరిగా పాటిం చాలని తెలిపారు. కన్న తల్లిదండ్రులకు ఉన్నఊరికి పాఠశాలకు, విద్యనేర్పిన ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు పరీక్షా కిట్స్ అందించారు. ఈసందర్భంగా కలెక్టర్‌ను ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో డిఈఓ రమేష్, ఏఎంఓ శ్రీనివాస్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు వేణుగోపాల్‌రెడ్డి, కమల ఎస్ఆర్పీలు వాసుదేవరెడ్డి, శామ్యూల్, ఆనంద్, త్రిపురారి పద్మ, వజ్రయ్య, నరసింహమూర్తి, పవన్‌కుమార్, సీఆర్పీలు దయాకర్, రవీందర్, సంపత్‌రాజు, మండలంలోని పాఠశాలల హెచ్‌ఎంలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులకు ధర్నా చేసే హక్కు లేదు

నల్లబెల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

బిఆర్ఎస్ పాలనలో ప్రజా సమస్యలు ఏమాత్రం పట్టని బిఆర్ఎస్ నాయకులకు ప్రస్తుతం ధర్నా చేసే నైతిక హక్కు లేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి అన్నారు. మంగళవారం నల్లబెల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలలో అధికారంలో ఉండి ప్రజా సమస్యలు గాలికి వదిలేసి అక్రమంగా ఆస్తులు సంపాదించుకొని అభివృద్ధిని మరిచి రైతులను పట్టించుకోకుండా కేవలం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు మాత్రమే పథకాలు అందించి నిజమైన లబ్ధిదారులకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందించని చరిత్ర అకాల వర్షం వల్ల పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించకుండా భూమిలేని బిఆర్ఎస్ నాయకులకు నష్టపరిహారం అందించిన చరిత్ర మీదన్నారు. పదేండ్ల పాలనలో మీరు చేసిందేమి లేదన్నారు. అగ్గిపెట్టెంత ఇంటిలో కొడుకు, కోడలు, కూతురు, అల్లుళ్లు ఇంటి యజమానులు ఎక్కడుంటారు. మేము కట్టిస్తాము డబుల్‌బెడ్‌రూం, రైలు డబ్బంతా ఇల్లు అని పేదల ఇండ్లను ఊడపికిచ్చి పందిరేస్తిరి కదా?

దళితులకు సీఎం చేస్తానని దళితులకు మూడు ఎకరాల భూమిస్తా అన్నారని ఇచ్చారా అన్ని ప్రశినంచారు. నిరుద్యోగ భృతి, ఇంటికో ఉద్యోగం, రేషన్ కార్డులు ఇవ్వన్ని మీ పాలనలో ప్రశ్నార్ధకంగా మిగిలాయన్నారు. పేదలకు కనీస వసతులు కూడా కల్పించలేని మీ పాలన అన్నారు. అలాంటి నాయకులు ప్రస్తుతం ధర్నాలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారు శేఖర్‌గౌడ్, ప్రధానకార్యదర్శి చార్ల శివారెడ్డి, మండల ఉపాధ్యక్షులు మాలోతు మోహన్, మండల కార్యదర్శి జెట్టి రామ్మూర్తి, ఇంద్రరెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు బావిసింగ్‌గ, జిల్లా మునీందర్, తేజావత్ సమ్మయ్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రజల ఆకాంక్షల పరిపూర్తికి ఉద్యమిద్దాం

నర్సంపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



తెలంగాణ ప్రజల ఆకాంక్షల పరిపూర్తికై ఉద్యమించాలని అఖిల భారత సంఘం రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు మొగిళి ప్రతాప్‌రెడ్డి, వరంగల్ జిల్లా కార్యదర్శి కోడి సోమన్నలు అన్నారు. ఫిబ్రవరి 16 రోజున ఓంకార్ భవనం, బాగ్‌లింగంపల్లి హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షల పరిపూర్తికై ఉద్యమించాలని, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక పద్ధతులను ప్రతిఘటించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాల అమలుకై పోరాడాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ పోడు భూములకు పట్టాలిస్తానని, నమ్మించి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదివాసులను పట్టించుకోలేదని విమర్శించారు. ఆదివాసీలు, గిరిజనులు, పేదల భూములకు పట్టాలు ఇవ్వడంలోనూ, బిఆర్ఎస్, బిజెపిల మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పూర్తిగా నిర్లక్ష్య దోరణినే అవలంభించిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రతిఘటనా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 16న హైదరాబాద్‌లో సిపిఐ(ఎంఎల్) న్యూడెమాక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర సదస్సుకు ఆదివాసీలు, పేద ప్రజలు, దళిత ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ముక్క రవి,, అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ నాయకులు దండుల్ల సంపత్, ప్రజా సంఘ నాయకులు, సులేమాన్, భాష, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# లింగగిరిలో కంఠమహేశ్వరస్వామి బోనాల వేడుకలు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



మండలంలోని లింగగిరి గ్రామంలో కంఠమహేశ్వరస్వామి బోనాల వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. గ్రామ క్రాస్‌రోడ్డు వద్ద ఉన్నటువంటి ఆలయం వద్ద మహిళలు బోనాలతో తరలివచ్చారు. అలాగే ఆలయంలో కంఠమహేశ్వరస్వామి సురమాంబదేవికి కళ్యాణోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందుకోసం మహిళలు, తీసుకొచ్చిన పాలు, బెల్లంతో చేసిన పరమాన్నం ఆలయం వద్ద స్వామివారికి అర్పించారు. అనంతరం గౌడకులస్తులు, గీతకార్మికులు తమయొక్క వృత్తికి సంబందించిన మోపు, ముత్తాదులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కుటుంబ సభ్యులు, బందువులు తరలివచ్చి ఆలయం వద్ద స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకోగా ఆప్రాంతం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పులి రమేష్‌గౌడ్, ఉపాధ్యక్షుడు బూర్గు శ్రీనివాస్, కార్యదర్శి పరకాల రాజన్న, కోశాధికారి గట్టు శ్రీనివాస్, వెంకటనర్సు, పాలకుర్తి వెంకటేశ్వర్లు, అమీనాబాద్‌గౌడ సంఘం అధ్యక్షుడు అంబాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బూడిది చిన్న వెంకటేశ్వర్లు, సట్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరుపల్లిలో గ్రామదేవత వేడుకలు

నల్లబెల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



మండలంలోని గుంటూరుపల్లిలో గ్రామదేవత (గ్రామపండుగు) వేడుకలు విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ బాసాని ప్రకాష్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. గ్రామము ఏర్పరిచి 84 వసంతాలు పూర్తిఐన సందర్భంగా ఇట్టి పండుగను ప్రతియేటా ఫిబ్రవరి 11వ తేదిన నిర్వహించు కొనుచూ నరగామ దేవత ఐన లుర్దుమాతను పూజించుచు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# తిమ్మరాయిని పహాడ్‌లో కొండచిలువ ప్రత్యక్షం

చెన్నారావుపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త కొండ చిలువ ప్రత్యక్షమైన సంఘటన మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో మంగళవారం నెలకొంది. గ్రామానికి చెందిన సందీప్ అనే యువ రైతు రోజు మాదిరిగానే సమీపంలోని మొక్కజొన్న చేనువద్దకు వెళ్లాడని స్థానికులు తెలిపారు.



అక్కడే ఉన్నటువంటి కొండ చిలువను చూసిన రైతు భయాందోళనకు గురయ్యాడన్నారు. వెంటనే అట్టి సమాచారాన్ని స్థానికులు సంబంధిత అటవీశాఖా అధికారులకు సమాచారం ఇచ్చారన్నారు. దీంతో అటవీశాఖ శిక్షణ ఆఫీసర్ సరిత, సిబ్బందితో గ్రామానికి చేరుకున్నారు. స్థానిక యువకుల సహకారంతో ప్రాణంతో ఉన్నటువంటి కొండచిలువను గ్రామపంచాయతీ వద్దకు తీసుకొచ్చారు. అనంతరం అటవీ శాఖ అధికారులు దానిని పాకాల అభయారణ్యంలో వదిలేసినట్లు వారు పేర్కొన్నారు. కాగా పాకాల వట్టివాగు పరిసర ప్రాంతంలో కొండ చిలువలు ప్రత్యక్షం కావడం పట్ల రైతులు, స్థానికులు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు.

## నర్సంపేట వార్త

# నాటుసార తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు

నర్సంపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



నాటు సారా తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సీఐ నరేష్‌రెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాటు సారా నిర్మూలనకై నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో విస్తృత స్థాయిలో వాహనాల తనిఖీలను నిర్వహించగా నర్సంపేట మండలం బానోజీపేట గ్రామ శివారులో ఒక వ్యక్తి అక్రమంగా నాటుసారా తరలించగా అధికారులు పట్టుకొని ద్విచక్ర వాహనాన్ని ఐదు లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని సీతారంతండాకు చెందిన వంకుడోతు అనే వ్యక్తిపై కేసు నమోదు చేశారు. దీంతో పాటు నెక్కొండ మండలం పెద్దకొర్పోల్ గ్రామ శివారులో వాహన తనిఖీలు నిర్వహించగా మర్లబాట తండాకు చెందిన బానోతు హనుమ, జర్పుల జందులాల్ అనే వ్యక్తులు ద్విచక్ర వాహనంపై నాటు సారా తరలిస్తూ అధికారులకు పట్టుబడగా వారిపై కేసు నమోదు చేసి ద్విచక్ర వాహనాన్ని, సెల్ ఫోన్ 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో సిఐ నరేష్‌రెడ్డి, ఎస్ఐ శార్వాణి, సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

చెన్నారావుపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో మృతుని కుటుంబానికి దాతలు ఆర్థిక సహాయం అందించారు. గ్రామానికి చెందిన కొయ్యడి రాజు ఇటీవలే మృతిచెందారు. ఈ మేరకు గ్రామానికి చెందిన ఉద్యోగ, వ్యాపార వ్యవసాయ దారుల సంఘం ఆధ్వర్యంలో దాతలు ముందుకు వచ్చారు. తమవంతు సహాయంగా వారు బాధిత కుటుంబానికి రూపాయలు 13వేలు అందించి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా సంఘం వ్యవస్థాపకులు పులి దేవేందర్ మాట్లాడుతూ గ్రామంలో ఆపదలో ఉన్నా కుటుంబాలను ఆదుకునేందుకు తాము సిద్దంగా ఉన్నామన్నారు. గతంలో సైతం ఎంతో మందిని ఆదుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మేర్గు కుమారస్వామి, నర్మెట్ట బిక్షపతి, రుద్ర రాజు, గణపతిరెడ్డి, గుల్లపల్లి రమేష్, కొయ్యడి ఎల్లగౌడ్, కృష్ణప్రశాంత్, ఈర్ల రమేష్, కొయ్యడి రమేష్, సాంబయ్య, చిలుపూరి రాజు, తదితరులు ఉన్నారు.

# రేణుక ఎల్లమ్మ బోనాల పండుగకు హాజరైన మోకుదెబ్బ నాయకులు

నర్సంపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

పట్టణంలోని ద్వారకాపేటరోడ్డులోని సర్వాపురంగౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ బోనాల పండుగ మంగళవారం నిర్వహించారు. ఈ వేడుకలకు గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ వరంగల్ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలం వీరన్నగౌడ్, డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్, దుగ్గొండి మండల అధ్యక్షులు తడుక కొమురయ్య, మల్లంపల్లి గౌడ సంఘం అధ్యక్షులు గుండెబోయిన రమేష్‌గౌడ్, సర్వాపురం ద్వారకపేట గౌడ సంఘం కమిటీ సభ్యులు కందుకూరి వెంకటేశ్వర్లు, బుర్గు సాయిగౌడ్, బూర్గు చరణ్‌గౌడ్, సట్ల సురేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హైవే రహదారి భూముల పరిశీలన

ప్రభుతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతుల వ్యవసాయ భూములను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం నేషనల్ హైవే అధికారులతో కలిసి పరిశీలించారు. మొగుళ్ళపల్లి మండలం ఇస్సీ పేట, రంగాపురం గ్రామాలలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే లో భూములు కోల్పుతున్న రైతులతో ముఖానికి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నాగ్ పూర్ నుండి విజయవాడ వరకు నూతనంగా నిర్మిస్తున్న నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే భూపాలపల్లి జిల్లాలో టేకుమట్ల, చిట్యాల, మొగుళ్ళపల్లి మండలాల్లోని పలు గ్రామాల మీదుగా వెళ్తున్న క్రమంలో భూ సేకరణ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. మొగుళ్ళపల్లి మండలంలోని ఇస్సీ



పేట, రంగాపూర్, మేదర మెట్ల, మొగుళ్ళపల్లి గ్రామాలలో సుమారు 8.78 కిలో మీటర్ల మేర నేషనల్ హైవే వెళ్తున్న క్రమంలో రైతులనుండి భూసేకరణ చేపట్టామని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రైతులకు పరిహారం అందిస్తామన్నారు. రంగాపూర్ గ్రామ శివారులో 20 ఎకరాల విస్తీర్ణంలో రెస్ట్ పాయింట్ (పార్కింగ్ ఏరియా)ఏర్పాటు చేస్తున్నారని నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి దానిని ప్రభుత్వ భూమి ఉన్న చోటకు మార్చాలని రైతులు కోరగా నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి మార్చుటకు ప్రయత్నిస్తానని కలెక్టరు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం జిల్లా కలెక్టర్ తమ వ్యవసాయ భూములను సందర్శించినందుకు రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే పి.డి దుర్గా ప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఏ.డీ సునీల్, ఆర్డీఓ రవి,తహసీల్దార్ సునీత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన డైరెక్టర్లను కలిసిన ఏఐటీయూసీ నాయకులు

భూపాలపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

సింగరేణి లో నూతన డైరెక్టర్లుగా నూతనంగా డైరెక్టర్ ఆపరేషన్ గా ఎల్వి సూర్యనారాయణ, డైరెక్టర్ పిపిగా కొప్పుల వెంకటేశ్వర్లు ను యాజమాన్యం సిఎండి బలరాం నాయక్ నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ...నూతనంగా ఎంపికైన డైరెక్టర్లు ఎల్వి సూర్యనారాయణ, కొప్పుల వెంకటే శ్వర్లు ను మంగళవారం హైదరాబాదులో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ.. సింగరేణిలో డైరెక్టర్లు లేక అనేక కార్మిక సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. డైరెక్టర్ల నియామకంతో సమస్యలు పరిష్కారం అవుతా యని వారు ఆశాభావం వ్యక్తం చేశా రు. సింగరేణికి మంచి అనుభవం ఉన్న డైరెక్టర్లను



ఎంపిక చేసినందు కు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం కు హృదయ పూర్వక కృతజ్ఞతలను వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రైతుల పాలిట గుదిబండగా మన ఆగ్రోస్

**పురుగుల మందులు తీసుకుంటేనే**

**ఎరువుల బస్తాలు**

**అడ్రస్ లేని వ్యవసాయ శాఖ**

**అధికారులు**

**దిక్కుతోచని స్థితిలో రైతన్నలు**

చిట్యాల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :

దేశానికి వెన్నెముక గా పేరుఘటించిన రైతన్నలకు ఎరువుల బస్తాలు సమయానుకూలంగా లభించడం లేదు. కొనబోతే కొరవి, అమ్మబోతే అడివి అనే చందంగా రైతన్నల పరిస్థితి దిగజారింది. పర్యవేక్షించాల్సి న అధికారులు కమీషన్ లకు కక్కుర్తి పడడంతో దిక్కుతోచని పరిస్థితిలో రైతన్నలు కొట్టుమిట్టాడుతున్నారు. ఎరువుల బస్తాలకు వెళితే క్రిమిసంహారక మందులను కొనుగోలు చేస్తేనే ఎరువుల బస్తాలు ఇస్తామని లింకు పెడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు రైతులు ఆపోతున్నారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలో ని మన ఆగ్రోస్ యాజమాన్యం ఉచ్చులో రైతులు పడి విలవిలలాడుతున్నారు. ప్రస్తుత యాసంగి కాలంలో ఎరువుల బస్తాలకు మంచి డిమాండ్ ఉంది. పత్తి పంటలను తొలగించిన రైతాంగం అప్పులను అధిగమించేందుకు మొక్కజొన్న పంటలను సాగు చేశాను. వరి, మిర్చి పంటలు రైతులు ఆశించిన మేరకు ఫలితాలు రాక అగ




మ్య గోచారంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ నేపథ్యంలో సబ్సిడీలో ఎరువుల బస్తాలను రైతులకు అందించాలనే సంకల్పం ప్రభుత్వానికి ఉన్నప్పటికీ అది ఆచరణలో అమలు కావడం లేదని రైతులు మండిపడుతున్నారు. లక్షల్లో అప్పుల పాలైన రైతన్న వాటిని పూడ్చుకునేందుకు నానా తండాలు పడాల్సి న దుస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో రైతుల పరిస్థితిని గమనించిన మన ఆగ్రోస్ యాజమాన్యం వ్యవసాయ శాఖ అధికారులతో కుమ్మక్కై రైతుల నడ్డి విరుస్తున్నారనీ రైతులు మండిపడుతున్నారు. ఎరువుల బస్తాల కోసం మన గ్రోమోర్ సెంటర్ కు వెళితే క్రిమిసంహారక మందులు తీసుకుంటేనే ఎరువుల బస్తాలను ఇస్తామని బాహాటంగా చెప్పడం విమర్శలకు తావిస్తోంది. మిర్చి ధరలు పూర్తిగా పడిపోయినప్పటికీ రైతులు ఉన్న పంటలను కాపాడుకోవడానికి నిత్యం పంటచేలల్లో శ్రమిస్తూనే ఉన్నారు. చివరగా వచ్చే పంటలు కాపాడుకొని తెచ్చిన అప్పులకు వడ్డీలు కడతామనే పరిస్థితిలో ఎరువుల బస్తాల కోసం నిత్యం బారులు తీరుతూనే ఉన్నారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకున్న మన ఆగ్రోస్ యాజమాన్యం ఎరువుల బస్తాలు స్టాక్ చేసి కృత్రిమ కొరత సృష్టించి, రైతుల వద్ద నుండి రూ 200 నుండి 150 వరకు అదనంగా వసూళ్ళు చేస్తూ రైతులను నిలువెల్లా దోపిడి చేస్తున్నా రని రైతులు కంటతడి పెడుతున్నారు. వేసిన పంటలను కాపాడుకునేందుకు అవసరం లేనప్పటికీ క్రిమిసంహారక మందులను కొనుగోలు చేసి, ఎరువుల బస్తాలను తీసుకోవలసి వస్తుందని రైతులు వాపోతున్నారు. ఇంత అవినీతి అక్రమాలు జరుగుతున్నప్పటికీ వ్యవసాయ శాఖ అధికారులు నిద్రమత్తు వీడక, వారి వద్ద నుండి కమిషన్లు పొందుతూ దగా చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆరుగాలం కష్టపడి మిర్చి పంటలు పండిస్తే సరియైన గిట్టుబాటు ధర లేక అప్పుల పాలు అవుతున్నామని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి , పురుగు మందులు విక్రయిస్తేనే, ఎరువులు ఇస్తామని రైతులను దగా చేస్తున్న మన గ్రోమో ర్ యాజమాన్యం, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై మన గ్రోమోర్ మేనేజర్ ను వివరణ కోసం యత్నించగా అందుబాటులోకి రాలేదు.

జయశంకర్ వార్త



## మోడల్ పాఠశాలలో అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలి ప్రిన్సిపల్ తిరుపతి

గణపురం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ పాఠశాలలో అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ తిరుపతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో100 సీట్లు 7వ తరగతి నుండి 10 వ తరగతుల్లో మిగిలిన సీట్లకు అడ్మిషన్ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తుందని ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈనెల 28వ తేదీలోగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తిరుపతి సూచించారు.

## డిమాండ్ కు అనుగుణంగా కార్యాచరణ రూపొందించాలి

భూపాలపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

రోజు రోజుకు ఎండలు విపరీతంగా పెరగడంతో విద్యుత్ డిమాండ్ కూడా క్రమేపి పెరుగుతున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా వేసవి కాల ముందస్తు కార్య చరణ చర్యలు చేపట్టామని భూపాలపల్లి సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ బి.మల్చూరు స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 10 న 15998 మెగావాట్ల గరిష్ట డిమాండ్ నమోదు అయ్యిందని తెలిపారు . సర్కిల్ పరిధిలో ఈ నెలలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 378 మెగావాట్లు. ఈ నెల 10 వ రోజున 8.20మిలియన్ యూనిట్లు నమోదు అయ్యిందని , రాబోయే మూడు నెలల్లో కూడా గణనీయంగా విద్యుత్ డిమాండ్ పెరిగే అంచనాల ప్రకారం గత మూడు నెలల నుండి వేసవి కాల ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని అందుకు అనుగుణంగా సరిపడా మోలిక సదుపాయాలను ఏర్పాటు చేశామని తెలిపారు . ఇందులో భాగంగా 38 కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశామని, 12 ట్రాన్స్ఫార్మర్ల సామర్థం కూడా పెంచామని , సబ్ స్టేషన్ లో 1 పవర్ ట్రాన్స్ఫార్మర్లను నెలకొల్పామని వివరించారు. అవసరం మేరకు కొత్త ఫీడర్ల ను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఫిబ్రవరి చివరి కల్లా మిగతా పనులను పూర్తి చేస్తామని వివరించారు . పూర్తిగా వేసవికి సన్నద్ధం అయ్యామని ఎటువంటి అంతరాలు లేకుండా మెరుగైన విద్యుత్ సరఫరా చేస్తామని స్పష్టం చేశారు. ముందస్తుగా వేసవి కార్యచరణ సిద్ధం చేసుకోవడం వలన ఇదంతా సాధ్యమైందని తెలిపారు .

## బకాయలను సత్వరమే వసూలు చేయాలి

భూపాలపల్లి. ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ కార్యాలయపు రెవెన్యూ సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణంలో గల పేరుకుపోయినటువంటి ఇంటి పన్నులు, నల్లా పన్నులు మరియు ట్రేడ్ లైసెన్స్ ఫీజులలో వసూలు విషయంలో అలసత్వం పహిస్తున్నటువంటి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భూపాలపల్లి పట్టణంలో ఇప్పటివరకు పన్నుల వసూలు శాతం 40 మాత్రమే ఉన్నందున పన్నుల వసూలు శాతం 100 కోసం కార్యాచరణకు గత సమావేశంలో అందరికీ దిశా నిర్దేశం చేసినారు. అయినప్పటికీ పన్నుల వసూలు విషయంలో అభివృద్ధి లేనందువలన, ఈ సమీక్షా సమావేశంలో 100 పన్నుల వసూలు గూర్చి అందరూ కలిసి పని చేయవలసిందిగా పన్ను వసూలు 100 చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. పట్టణ ప్రజలు కూడా సంబంధిత పన్నువసుల అధికారులకు సహకరించి వారికి సంబంధించిన ఇంటి పన్నులు , నల్ల పన్నులు , ట్రీ లైసెన్స్ ఫీజులు బకాయి లేకుండా చూసుకొని పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని కమిషనర్ తెలియజేశారు.



## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే పీడియాక్ట్ నమోదు చేస్తాం

**-సిఐ రాజ్‌కుమార్‌గౌడ్**

*మరిపెడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:*



అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వారిపై పీడియాక్ట్ నమోదు చేస్తామని మరిపెడ సిఐ రాజ్‌కుమార్‌గౌడ్ అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో వారు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్ ఆదేశాల మేరకు నేటి నుండి అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మరిపెడ, సీరోలు, చిన్నగూడూరు మండలాల్లో ఇప్పటి వరకు ఇసుక రవాణా కోసం ఎటువంటి అనుమతులు ఇవ్వలేదన్నారు. అన్ని ఇసుక ర్యాంప్‌ల వద్ద ట్రెంచ్‌లు ఏర్పాటు చేశామని వాటిని ద్వంసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇసుక రవాణా చేసిన ట్రాక్టర్‌ను సీజ్ చేస్తామన్నారు. గతంలో అక్రమ ఇసుక రవాణా కేసులు ఉన్న వారిపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సిఐ వెంట ఎస్సైలు బొలగాని సతీష్‌కుమార్, సంతోష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## క్షయ వ్యాది నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

**-పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి**

*మరిపెడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:*



క్షయ వ్యాది నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యమని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాది నిర్ధారణ కొరకు రెండు వారాల నుండి దగ్గు, జ్వరం ఉన్న వారి నుండి 39మంది తెమడ శాంపిల్స్ తీసుకున్నామన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ ఈ శాంపిల్స్ జిల్లా కేంద్రానికి పంపి టిబి నిర్ధారణ అయిన వారికి 6నెలల ఉచిత చికిత్సతో పాటు రూ.500పారితోషికం ఇవ్వడం జరుగుతుందన్నారు. మండలంలో టిబిని అంతం చేయడం కోసం వయోజన బిసిజి వ్యాక్సిన్ కోసం సర్వే చేయడం జరిగిందని త్వరలో వారందరికి వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ సుదర్శన్, అచార్యులు, ల్యాబ్ టెక్నిషియన్ అనిత, రవికుమార్, హెల్త్ అసిస్టెంట్ నర్సయ్య, ఫిరోజ్, ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాదించాలి

*మరిపెడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:*




విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి పదొవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాదించాలని మరిపెడ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు అనంతరాము అన్నారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆంగ్ల స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో స్టేట్ రిసోర్స్ పర్సన్ బయగాని రామ్మోహన్‌తో కలసి మాట్లాడుతూ ఐఎఫ్‌సి, ఎంఎల్‌ఎస్ పదొవ తరగతి పరీక్షల అవగాహన కార్యక్రమాలను అనుసరించి వారి పాఠశాలలో ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానల్ ఉపయోగిస్తూ అధునాతనమైన బోధన చేసి అత్యుత్తమ ఫలితాలు సాదించాలని కోరారు. స్టేట్ రిసోర్స్ పర్సన్ అంథోని డిసౌజ, డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ శంకర్, ఆయా మండలాల ఆంగ్ల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

*గార్ల, ఫిబ్రవరి11 ప్రభాతవార్త:*

భార్యతో ఘర్షణపడి క్షణికావేశంలో ఉరివేసుకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలో మంగళవారం జరిగింది. ఎస్సై షేక్ రియాజ్‌పాష తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి సీతంపేట పంచాయితీ గ్యామాతండా(మంగళితండా) గ్రామానికి చెందిన బాణోత్ ధర్మ(48)ని తన భార్య డబ్బులు వృధాగా ఎందుకు ఖర్చుపెడుతున్నావని అడిగింది. దీంతో భార్యతో గొడవపడి తమపంట చేనుకు వెళ్ళి చేనుకు ఉన్న ఫెన్సింగ్ వైర్‌తో ఉరివేసుకోగా గమనించిన తల్లి కేకలు వేసింది. కేకలు విన్న సమీపంలో పోలాలలో పనిచేస్తున్న వారు ధర్మాను ఇంటికి తీసుకవచ్చి సిపిఆర్ చేసినా అప్పటికే మృతిచెందినట్లు మృతుడి తల్లి తిరుపతమ్మ ఫిర్యాదులో పెర్కోని పోలీస్‌స్టేషన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పెర్కోన్నారు.

## ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో మాధవపురం విద్యార్థికి ప్రథమస్థానం

*మహబూబాబాద్,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:*



జిల్లాస్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో మాధవపురం పాఠశాల విద్యార్థి నక్కా విష్ణువర్ధన్ ప్రథమస్థానంలో నిలువడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంకా బద్రినారాయణ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం వారు మాట్లాడుతూ సైన్స్ అనేది దైనందిన జీవితంలో చాలా ముఖ్యమైందని సైన్స్ అభివృద్ధి చెందడం పట్ల రోజువారి జీవితంలో మనం ఎన్నో సౌకర్యాలను పొందుతున్నామన్నారు. విద్యార్థులు అందరు సైన్స్ సబ్జెక్టును బాగా చదివి భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా రాణించాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం పాఠశాలలో అన్ని సబ్జెక్టులలో నిష్ణాతులైన ఉపాద్యాయ బృందం ఉందని విద్యార్థులు బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాదించాలన్నారు. అనంతరం విద్యార్థి విష్ణువర్ధన్‌తో పాటు గైడ్ టీచర్ భౌతికశాస్త్ర ఉపాద్యాయుడు బాబురెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయ బృందం స్నేహలత, పరమాత్మచారి, బాబురెడ్డి, హైమావతి, మమతలు పాల్గొన్నారు.

## గ్రామదేవతను దర్శించుకున్న ట్రైకార్ చైర్మన్ బెల్లయ్యనాయక్

*మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:*



తెలంగాణ ట్రైకార్ చైర్మన్, టిపీసీసీ ఎస్టిసెల్ రాష్ట్ర చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ బొడ్రాయి గ్రామదేవత ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులను ఉత్సవ విషయాలను అడిగి తెలుసుకున్నారు. మహబూబాబాద్ పట్టణ ప్రజలకు గ్రామ దేవత బొడ్రాయి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, పట్టణం అన్నివిధాలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వారి వెంట టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు హరినాయక్, పట్టణ ఓబిసి సెల్ అధ్యక్షులు లింగాల వీరభద్రంగౌడ్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖలీల్, ఎడ్ల రమేష్, పల్లి సుధాకర్, తేజావత్ శంకర్‌నాయక్, శివయాదవ్, గిరిధర్‌గుప్తా, పద్మం ప్రవీణ్, రామునాయక్, యాకుబ్, గఫూర్, యుగందర్ తదితరులు ఉన్నారు.

## సాంకేతికపరంగా విద్యార్థులకు బోధించాలి

*గార్ల, ఫిబ్రవరి11 ప్రభాతవార్త:*

సాంకేతక పరంగా విద్యార్థులకు బోధిస్తే విద్యార్థులు సులభంగా గ్రహిస్తారని జిల్లా రీసోర్స్ పర్సన్ కొలిపాక శ్రీనివాస్ అన్నారు. మండల పరిధి ముల్కనూరు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో మంగళవారం జరిగిన తెలుగు కాంప్లెక్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాఠశాలలోని 8, 9, 10వ తరగతుల విద్యార్థులకు అన్ని సబ్జెక్టులలో ఇంటరాక్టివ్ ప్యానల్ బోర్డుల ద్వారా విద్యాబోధన సులభతరమన్నారు. ఈపద్ధతిలో బోధన విద్యార్థులకు సులభంగా అర్ధం కావడమే కాక నాణ్యమైన బోధన పద్దతి అని అన్నారు. ఈకార్యక్రమంలో మండల ఆర్‌పిలు సరస్వతి, నరేందర్, దస్తగిరి, రాములు, అబ్దుల్, అజీజ్, రజని, స్నేహలత, తదితరులున్నారు.



మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## పంచాయతీ ఎన్నికలపై అవగాహన

**-మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య**

*మహబూబాబాద్,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:*



రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని అయోధ్య గ్రామంలో అవగాహన కార్యక్రమాన్ని రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.సర్వయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా, శాంతయుత వాతావరణం ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలన్నారు. అదేవిధంగా సైబర్ క్రైమ్, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. రూరల్ ఎస్సై దీపిక, ప్రొబెషనరీ ఎస్సై నరేష్, ఏఎస్సై జాకీర్, కానిస్టేబుల్స్ రవి, వెంకన్న, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

**-రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సర్వయ్య**

*మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:*



ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వారిపై జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మహబూబాబాద్ రూరల్ సిఐ పి.సర్వయ్య అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ మహబూబాబాద్, కురవి, కేసముద్రం మండలాల్లో ఇప్పటి వరకు ఇసుక రవాణాకై ఎలాంటి అనుమతులు లేవన్నారు. ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేసిన ట్రాక్టర్‌ను సీజ్ చేసి కోర్టులో డిపాజిట్ చేస్తామన్నారు. గతంలో ఇసుక అక్రమ రవాణా కేసులు ఉన్న వారిని బైండోవర్ చేయడం జరుగుతుందని, మరల వారు అక్రమంగా ఇసుక రవాణా చేస్తే పీడియాక్టు నమోదు చేస్తామన్నారు. ప్రజలందరు సహకరించాలని కోరారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

**-సిఐ రవికుమార్**

*బయ్యారం,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:*

మండల పరిధిలో అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ రవికుమార్ అన్నారు. ఇసుక ర్యాంప్‌లు, అలిగేరు బ్రిడ్జి వద్ద మంగళవారం ట్రెంచ్‌లు తవ్వించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా ఇసుక రవాణా జరిగే ప్రజలు డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. పోలీస్ వారి సూచనలకు విరుద్ధంగా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతి పొందిన వారికి ఇసుకను తరలించే అనుమతి ఉందన్నారు. ఇతరులు ఎవరైనా తాము సబ్ కాంట్రాక్టర్స్ అని, ఇతర పేర్లతో ఎటువంటి లావాదేవిలు జరిపినా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. వారి వెంట ఎస్సై తిరుపతి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## వ్యక్తిపై దాడి అటెంప్ట్ మర్డర్ కేసు నమోదు చేసిన పోలీసులు

**పరారీలో నిందితుడు**

ఇనుగుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 11



తండాలో వ్యక్తిపై దాడి కేసులో అటెంప్ట్ మర్డర్ కేసు పోలీసులు నమోదు చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది నెల్లికుదురు ఎస్సై రమేష్ బాబు తెలిపిన కథనం ప్రకారం మండలంలోని మీట్య తండాకు చెందిన గుగులోతు రమేష్ పై (36) అదే తండాకు చెందిన బానోతు శంకర్ సోమవారం రాత్రి మీట్య తండా పరిధిలోని లైన్ తండా వద్ద దాడి చేసి పారిపోయాడని రమేష్ తలకు బలమైన గాయం కావడం జరిగింది తెల్లవారుజామున స్థానిక తండా వాసులు చూసి రమేష్ ను మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్ కు తరలించగా పరిస్థితి విషమించడంతో అక్కడినుండి వరంగల్ ఎంజీఎం కు తరలించారని ప్రస్తుతం రమేష్ ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని రమేష్ బావమరిది బానోతు ప్రవీణ్ ఫిర్యాదు మేరకు బానోతు శంకర్ పై అటెంప్ట్ మర్డర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నిందితుడు పరారీలో ఉన్నట్లు ఎస్సై తెలిపారు.

## మండల అభివృద్ధికి కృషి చేయాలి

నరసింహుల పేట,ప్రభాతవార్త



మండల అభివృద్ధికి కృషిచేసి మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి అన్నారు మంగళవారం ఎంపీడీవో గా పదున్నత పొందిన ఎంపీడీవో కిన్నెర యాకయ్యని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మీర రాజేందర్ నాయక్ బంగార్య తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 17, 20తేదీల్లో జరగాల్సిన పరీక్షలు వాయిదా

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :

బ్యాంకులు, సెంట్రల్ రిజర్వు పోలీస్ కానిస్టేబుల్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, ఇతర పోటీ పరీక్షల నైపథ్యంలో ఈనెల17నుంచి జరుగవలసిన ఎంబీఏ/ఎంసీఏ మొదటి సెమిస్టర్, అదేవిధంగా ఈనెల 20నుంచి జరుగవలసిన పి.జి. (నాన్ ప్రొఫెషనల్) మొదటి సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేస్తున్నట్లు, తిరిగి ఈ పరీక్షలు మార్చి మొదటివారంలో నిర్వహిస్తున్నట్లు, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో చూడవచ్చునని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు డాక్టర్ బి.ఎస్.ఎల్. సౌజన్య, డాక్టర్ ఆసిం ఇక్బాల్ ఒక సంయుక్త ఒక ప్రకటనలో తెలిపారు.

## కేయూ దూరవిద్య నూతన సంచాలకులుగా ప్రొ.బి.సురేష్‌లాల్

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయంలోని దూరవిద్యా కేంద్రం నూతన సంచాలకులుగా ప్రొఫెసర్ బి.సురేష్‌లాల్ మంగళవారం ప్రొఫెసర్ రామచంద్రం నుండి పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం కాకతీయ విశ్వవిద్యాలయం పలుపరిపాలన అధికారులు, అధ్యాపకులు, నాన్ టీచింగ్ ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఉద్యోగులు ప్రొఫెసర్ బి సురేష్‌లాల్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా దూరవిద్యకేంద్రంలోని ఉద్యోగులు సంచాలకులు సురేష్ లాల్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం ఉద్యోగ సంఘంనాయకులు, దూరవిద్యా కేంద్రం బోధన బోధనేతర ఉద్యోగులు, ఉద్యోగ సంఘం నాయకులు ప్రొఫెసర్ సురేష్‌లాల్‌ను కలిసి పూలమాలతో సత్కరించారు.

## అవగాహనా -ముందు జాగ్రత్తతో వ్యాధుల నివారణసాధ్యం

**-కేయూ వీసీ ఆచార్య ప్రతాప్‌రెడ్డి**

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :




అవగాహనా, ముందు జాగ్రత్తతో వ్యాధుల నివారణసాధ్యం అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ జాతీయసేవా పథకం ఆధ్వర్యంలో ఎన్.ఎస్.ఎస్. సమన్వయ అధికారి ఆచార్య ఈసం నారాయణ అధ్యక్షతనలో జిల్లాస్థాయి ఎచ్.ఐ.వి/ఎస్.టి.ఐ అవగాహనా కార్యక్రమం 'రెడ్‌రిబ్బన్ క్లబ్' ను ప్రారంభిస్తూ, వాలంటీర్లను ఉద్దేశించి ప్రసంగించారు. మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారవద్దన్నారు. మానవ జీవితానికి ఒకసార్థకత ఉండాలి. ప్రజలలో అవగాహనా కల్పించటం జాతీయ సేవాపథకం వాలంటీర్ల సేవలు అభినందనియం అన్నారు. అవగాహనాతో ఎంతటి సమస్యనైన దూరం చేయవచ్చునన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ క్షణికావేశంలో నిర్ణయాలు వద్దు, మాదకద్రవ్యాలు, ఆల్కాహాల్‌కు దూరంగా, జీవిత లక్ష్యానికి దగ్గరగా ఉండాలని, తల్లితండ్రుల కలలు నేరవేర్చాలన్నారు. స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ అసిస్టెంట్ డైరెక్టర్ జి.రమేష్, జిల్లా ప్రాజెక్ట్ మానేజర్ స్వప్న మధురి, పి.భవాని జాతీయ సేవాపథకం ప్రోగ్రాం ఆఫీసర్ లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్ పరీక్షల్లో పాత్ ఫైండర్ విద్యార్థుల ప్రతిభ

ఐనవోలు,ప్రభాతవార్త




శ్రీనివాస రామానుజం ఫౌండేషన్ ఒలింపియాడ్ లో పాతఫైండర్ జయకేతనం జనవరి నెలలో జరిగిన ఒలంపియాడ్ పరీక్షల్లో పాత్ ఫైండర్ విద్యార్థులు అద్భుతమైన విజయాలను సాధించారని పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వరావు తెలిపారు. జనవరి నెలలో జరిగిన శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఒలంపియాడ్ లో విద్యార్థులు ప్రతిభ కనబరిచినందుకుగాను వారిని అభినందించారు,పాఠశాల ప్రిన్సిపాల్ యండి సూభానుద్దీన్ మాట్లాడుతూ పిల్లలకు ఐఐటీ నీట్ పైన ఎక్కువ అవగాహనా కల్పిస్తూ అన్ని పోటీ పరీక్షల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారి విజయానికి కృషి చేస్తున్నామన్నారు.స్టేట్ ర్యాంకు కు సాధించిన కావ్య కు డిస్ట్రిక్ట్ ర్యాంకు సాధించిన యశ్వంత్, అశ్వతేజరెడ్డిలను అభినందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## యువత లక్ష్యం వైపు దూసుకెళ్లాలి

**ఎంపీడీవో కర్ణాకర్ రెడ్డి**

హసన్ పర్తి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త.

యువత లక్ష్యం వైపు దూసుకెళ్లాలని హసన్ పర్తి ఎంపీడీవో కర్ణాకర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మంగళవారం నెహ్రూ యువకేంద్రం బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నెహ్రూ యువ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన విజేతల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ఎంపీడీవో కర్ణాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందన్నారు. యువత చెడు వ్యసనాల బారిన పడకుండా సన్మార్గం వైపుగా పయనించాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాల కనుగుణంగా సమాజంలో గౌరవంగా జీవించాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ సునీత, ప్రధానోపాధ్యాయురాలు సుమాదేవి, విజయలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయుడు శీలం పార్థసారథి, వాసు దేవరావు, పూర్వపు వాలంటీర్ మండ రాజేష్, నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రాం అధికారి బానోతు దేవీలాల్, ఆఫీసు సిబ్బంది సిహెచ్. రాజేశ్వరరావుతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన యువతీ యువకులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే పిడి యాక్టు : ఎస్సై చిర్ర రమేష్‌బాబు

**ఇప్పటికే కేసులుంటే శిక్ష రెట్టింపు**

నెల్లికుదురు,ఫిబ్రవరి 11, ప్రభాతవార్త




అక్రమ ఇసుకరవాణా చేస్తే చట్టరీత్య కఠినంగా పిడి యాక్టు కేసులు నమోదు చేస్తామని,ఇప్పటికే కేసులు నమోదైన వారిపై శిక్షను రెట్టింపుతో కఠినమైన కేసులు నమోదు చేస్తామని స్థానిక ఎస్సై రమేష్‌బాబు తెలిపారు.మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ...జిల్లా ఎస్పీ రామ్‌నాథ్ కేకన్ ఆదేశాల మేరకు ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే పిడిపిపి,మైనింగ్ యాక్టువంటి కఠినమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.మండలంలోని ఆకేరువాగు పరివాహక ప్రాంతాలైన మేచరాజుపల్లి, ఎర్రబెల్లిగూడెం,నెల్లికుదురు,బ్రాహ్మణకొత్తపల్లి,మదనతుర్తి,మునిగలవీడు గ్రామాలకు సమీపంగా ఉన్న ఆకేరువాగు ప్రదేశాల్లో కందకాలు తీయిస్తున్నామని,అక్రమంగా ఇసుక రవాణాను మానుకోకుంటే శిక్షలు తప్పవని,ఇసుకను తరలించే ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని న్యాయస్థానానికి అప్పగించనున్నట్లు తెలిపారు.గతంలో ఇసక తరలింపులో పట్టుబడి కేసులు నమోదై ఉంటే,వాటిని పరిగణలోకి తీసుకుని శిక్షను రెట్టింపు చేయడం జరుగుతుందని తెలిపారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

చిన్నగూడూరు,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:



జిల్లాలో అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. మంగళవారం మండలంలోని ఆకేరు పరివాహక ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే ట్రాక్టర్‌ను సీజ్ చేస్తామన్నారు. ట్రాక్టర్ ఓనర్లు, వారు పరివాహక ప్రాంతా రైతులను పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వాలని, ఆకేరు వాగు పరివాహక ప్రాంతాల్లో కందకాలు త్రవ్వించాలని చిన్నగూడూరు ఎస్సై రూప్సీని ఆదేశించారు. ఎస్పి వెంట స్పెషల్ బ్రాంచ్ డీఎస్పి కృష్ణకిషోర్, మరిపెడ సిఐ రాజ్‌కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## బిసిలకు ఇచ్చిన హామిలను నిలబెట్టుకోవాలి

చిన్నగూడూరు,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో బిసిలకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టు కోవాలని చిన్నగూడూరు బిసి సంఘం మండల అధ్యక్షుడు దుండి మురళి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కామారెడ్డి సభలో బిసిలకు 42శాతం రిజర్వేషన్‌లు అమలు చేస్తామన్నారని, బిసిలకు లక్షకోట్ల బడ్జెట్ పెడుతామన్నారని, నూతన బిసి కార్పోరేషన్ ఏర్పాటు చేసి కార్పోరేషన్‌కు రూ.50కోట్ల బడ్జెట్ ఇస్తామని ఇంత వరకు ఎటువంటి హామిలు అమలు చేయలేదన్నారు. బిసి కార్పోరేషన్ కింద ప్రతి బిసి బిడ్డకు రూ.20లక్షల రుణాలు ఇవ్వాలన్నారు. కులగణను రీ సర్వే చేయాలన్నారు. త్వరలో చిన్నగూడూరు మండల బిసి సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

# నేటి నుండి మినీ జాతరల సందడి

*గూడూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*

మండలంలో శ్రీ సమ్మక్క సారాలమ్మ దేవతల మినీ జాతరలు ఈనెల 12 నుండి ప్రారంభం కానున్నాయి. ఈమేరకు ఇప్పటికే ఆయా జాతర ప్రాంగణాలను అందుకు అనుగుణంగా సిద్ధం చేసారు. మండలంలోని మహబూబాబాద్ జాతీయ రహదారి పక్కన మచ్చర్ల అడవుల్లోని వట్టెవాగు వద్ద నిర్వహించే చింతలగట్టు జాతర ప్రాంగణం మినీ జాతర నిర్వహణకు సిద్ధం చేసారు. జాతర ప్రాంగణంలో మంగళవారం సాయంత్రం నుండే దుకాణాల ఏర్పాటు సందడి ప్రారంభమైంది. అదే విధంగా ఏపూరు శివారు పాకాల వాగు ఒడ్డున ఉన్న గబ్బిలాలమడుగు వద్ద కూడా బుధవారం నుండి మినీ జాతర ప్రారంభం కానుంది. వట్టెవాగు చింతలగట్టు జాతర ప్రాంగణాన్ని ఇటీవల సందర్శించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ జాతర ప్రాంగణంలో భక్తుల సౌకర్యం కొరకు షెడ్డు నిర్మాణం



కొరకు సిడిపి నుండి నిధులు మంజూరు చేస్తామని ఇచ్చిన మాట మేరకు ఆ పనులు కూడా కొనసాగుతున్నాయి. కాగా ఈనెల 12 నుండి 14 వరకు మినీజాతర జరగనుండగా చట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు పెద్దెత్తున జాతరకు తరలివచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. దీని ధృష్ట్యా గూడూరు పోలీసు అధికారులు కూడా జాతర ప్రాంగణాన్ని పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేసారు.

# చీకటి పడితే బస్సులు బయటినుండే

*గూడూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*

కొంతమంది డ్రైవర్ల నిర్లక్ష్యం కారణంగా బస్టాండ్‌లోకి వెళ్లాల్సిన బస్సులను రోడ్డు మీదే ఆపుతున్న పరిస్థితి గూడూరులో నెలకొని ఉంది. గతంలో నిరాదరణకు గురైన బస్టాండ్‌ను ఆర్టీసి అధికారులు ఉపయోగంలోకి తెచ్చి బస్సులను బస్టాండ్‌లోకి మళ్లించేందుకు ఏర్పాట్లు చేసారు. ఐదారు మాసాలుగా ఈ ప్రక్రియ సజావుగానే కొనసాగుతున్నది. అయితే పొద్దంతా బస్టాండ్‌లో కంట్రోలర్ ఉన్న సమయంలో బస్సులు లోనికి వెళుతున్నప్పటికీ కొంచెం చీకటి పడితే కొంతమంది డ్రైవర్లు బస్సులను రోడ్డుపైనే ఆపి వెళ్లిపోతున్నారు. దీంతో బస్సుల కోసం బస్టాండ్ ప్రాంగణంలో వేచి ఉంటున్న ప్రయాణీకులు అయోమయానికి గురవుతున్నారు. నర్సంపేట డిపో మేనేజర్ ప్రసన్నలక్ష్మి చొరవతో బస్టాండ్ ప్రాంగణంలో ప్రయాణీకులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడమే కాకుండా ఇటీవల ఓ టీ, బిస్కెట్ స్టాల్‌ను కూడా ప్రారంభించారు. అయితే కొంతమంది డ్రైవర్లు వ్యవహరిస్తున్న




తీరు వల్ల డిఎం పడిన శ్రమకు ఫలితం లేకుండా పోతున్నదని స్థానికులు అంటున్నారు. చీకటి పడితే కొన్ని బస్సులు లోనికి తీసుకురాకుండానే వెళ్లిపోతున్నారని ప్రాంగణంలోని టీ స్టాల్ వ్యాపారి కూడా వాపోతున్నాడు. రాత్రివేళ కూడా బస్సులను బస్టాండ్ ప్రాంగణంలోకి తీసుకువెళ్లే విధంగా అధికారులు అవసరమైన ఆదేశాలు జారీ చేయాలని ప్రయాణీకులు కోరుతున్నారు.




# 13న వాహనాల వేలం

*గూడూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*

గూడూరు ఎక్సైజ్ కార్యాలయం వద్ద ఈనెల 13న ద్విచక్రవాహనాల బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. గుడుంబా, బెల్లం అక్రమరవాణా కేసుల్లో సీజ్ చేసి ఉంచిన ఈ ద్విచక్రవాహనాలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బహిరంగ వేలం ద్వారా విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల వారు స్వయంగా వాహనాలను చూసి సంబంధిత వేలం డిపాజిట్లు చెల్లించి ఈనెల 13న ఉదయం 10 గంటలకు జరిగే బహిరంగ వేలంలో పాల్గొనాలని కోరారు.

# ఇసుక వనరులను పరిశీలించిన పోలీసులు

*గూడూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*



రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక అక్రమరవాణా వ్యవహారంపై ఉక్కుపాదం మోపే దిశగా తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు పోలీస్‌శాఖ రంగంలోకి దిగింది. ఈమేరకు జిల్లా వ్యాప్తంగా కూడా ఇసుక ర్యాంపులు, ఇతర వనరులపై పోలీసులు నిఘా ప్రారంభించారు. ఇందులో భాగంగా గూడూరు మండలంలో కూడా ఇసుక తరలింపుకు అడ్డాలుగా ఉన్న పలు వాగులను సిఐ సూర్యప్రకాష్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డిలు మంగళవారం పరిశీలించారు. పాకాలవాగు, వట్టెవాగు పరివాహక ప్రాంతాలతో పాటు అడవుల్లో కూడా ఇంత కాలంగా ఇసుక రవాణా యధేచ్ఛగా కొనసాగింది. దీనిని నిరోధించాల్సిన ఓ శాఖకు చెందిన అధికారుల అండదండలతో కూడా ఇసుక దందా కొనసాగినట్లు ఆరోపణలు కూడా ఉన్నాయి. కాగా ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఈ వ్యవహారానికి తెరపడనుండే అవకాశాలు కనిపిస్తున్నాయి. వాగుల నుండి ట్రాక్టర్లలో ఇసుక తరలింపు జరిగే ప్రాంతాలను గుర్తించిన పోలీసులు ఇప్పటి నుండి నిఘా పెంచే దిశగా చర్యలు చేపట్టనున్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికే ఇటీవల తీగలవేణి ప్రాంతంలో ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు కేసులు కూడా నమోదు చేసారు. ఇప్పుడు మరింత నిషేధం అమలుకానున్న క్రమంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే కఠిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# అగ్నిప్రమాద భాధితుడికి సాయం



*గూడూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*

మండలంలోని బొల్లెపెల్లి శివారు ధర్మాతండాలో ఈనెల 10న సంభవించిన అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధమైన భాధితుడు భానోతు భద్రుకు అతని బంధుమిత్రులు అండగా నిలిచారు. ఈమేరకు మంగళవారం భద్రును పరామర్శించి తాము సేకరించిన రూ.50 వేలను ఆయనకు తమవంతు సాయంగా అందజేసారు. అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధమవడం వల్ల భద్రు సుమారు రూ.4లక్షల ఆస్థి నష్టపోయాడు. తండాకు చెందిన ఉపాధ్యాయుడు జి కృష్ణానాయక్‌తో పాటు బాలు, వెంకట్రాం, బిక్య, లచ్చిరాం తదితరులు భద్రును ఆదుకునేందుకు ముందుకొచ్చినవారిలో ఉన్నారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

*కొత్తగూడ ఫిబ్రవరి 11 ప్రభాత వార్త*

అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని గూడూరు సర్కిల్ సీఐ జీడి సూర్యప్రకాష్ ప్రకటనలో మంగళవారం తెలుపారని ఎస్సై కుశకుమార్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు లోబడి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే పోలీసులు చట్ట ప్రకారం, పిడిపిపి మరియు మైనింగ్ ఆక్ట్ లాంటి కఠిన మయిన సెక్షన్స్ కింద కేసులు పెట్టడం , వాహనాలను కోర్టుకు జప్తు చేయడం జరుగుతుందని అన్నారు. ఇసుక అక్రమ రవాణా నిరోధించేందుకు 100 కు డయల్ చేసి పోలీసు వారికీ సమాచారం అందించి, ఇసుక అక్రమ రవాణా నిరోధానికి పోలీసులకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి. పోలీసు వారి సూచనలకు విరుద్ధంగా ఎవరైనా తరలిస్తే కఠిన చర్యలు తప్పవు హెచ్చరిక జారీ చేశారు.

# గుట్కా ప్యాకెట్లు స్వాధీనం.

*శాయంపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:*

ప్రభుత్వ నిషేధిత గుట్కా,తంబాకు ప్యాకెట్లను, ఒక వ్యక్తిని అరెస్టు చేసి స్వాధీన పరుచుకున్నట్లు ఎస్సై జె.పరమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని కొప్పుల గ్రామంలో ప్రభుత్వ నిషేధిత గుట్కాలు,తంబాకు అమ్ముతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు ఆ గ్రామంలోని శివ కిరాణం పై దాడులు నిర్వహించగా 3 వేల గుట్కా,తంబాకు ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని కిరాణం యాజమాని పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ వెంకట్రావు నాయక్, పోలీస్ కానిస్టేబుల్ శ్రీశైలం ఉన్నట్లు వెల్లడించారు.

# ఆదివాసుల అభివృద్ధి కి నిధులు కేటాయించడం లో ప్రభుత్వ నిర్లక్ష్యం

*కొత్తగూడ ఫిబ్రవరి 11 ప్రభాత వార్త*



ఆదివాసీ గిర్జన ప్రజల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమీకృత గిర్జనాభివృద్ధి సంస్థ ఐ టీ డీ ఏ లకు నిధులు కేటాయించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ గిరజనులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని వారి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఐ టీ డీ ఏ లను పునరుద్దరణ చేస్తామని, ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచి పోతున్నా కేవలం పేపర్ ప్రకటనల ద్వారా నే ఆదివాసీ గిరజనులను ఊరించడం సమంజసం కాదని అన్నారు.తెలంగాణ రాష్ట్రము లోని,గత బి ఆర్ యస్ పార్టీ ప్రభుత్వం 10 ఏళ్లుగా షెడ్యూల్ ఏరియా చట్టాలను అమలు చేయక పోగా, ఉల్లంగనకు పాల్పడి ఏజెన్సీ ప్రాంతంలో ని విలువైన సహజ వనరులను ఇక్కడి ప్రజల భాగస్వామ్యం లేకుండానే అప్పటి ప్రభుత్వం లో ఉన్నత స్థానంలో ప్రజా ప్రతినిధులుగా కొనసాగిన వారు దోపిడీ చేశారని,అతే కాకుండా ఐటీడీఏ లకు,ఎలాంటి నిధులు కేటాయింపు చేయకుండా ఐటీడీఏ కార్యాలయాలను అస్త వ్యస్తం చేసి పూర్తిగా నిర్వీర్యం చేసి ఆదివాసీ గిర్జన ప్రజల ను మోసం చేసి ఎలాంటి సంక్షేమ పథకాలు అందించకుండా అభివృద్ధి కి దూరం చేసిందని అన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఆదివాసీ గిర్జన ప్రజల అభివృద్ధికి కట్టుబడి ఉంటామంటూనే ఐటీడీఏ లకు ఇప్పటికి ఏ మాత్రం నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తుందని గత ప్రభుత్వం మాదిరిగానే వనరుల దోపిడీకి పూనుకుంటూ ఆదివాసీల హక్కులను, కాల రాస్తుందని చట్ట విరుద్ధంగా వనరుల దోపిడీ చేసే విధానం ను తక్షణమే మానుకోవాలని,ఆదివాసీ గిరిజనుల భాగస్వామ్యం తో, మాత్రమే ఏమి చేసిన అవకాశం ఉంటుందని షెడ్యూల్ ఏరియా చట్టాలు చెబుతున్నా అవి ఏవి తమకు పట్టవన్న చందంగా వనరుల తరలింపు జరుపుతున్నారని, ఇక నైనా రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీల భారత రాజ్యాంగ హక్కులు,చట్టాలను అమలు లో ఉన్న ప్రాంతం లో ఆకృత్యాలకు పూనుకోవద్దని ఐటీడీఏ లను ప్రక్షాళన చేసి ఆ కార్యాలయాలలో చిత్తశుద్ధి తో పని చేసే అధికారులను నియమించి నిధులను కేటాయించి ఆదివాసీ గిరిజనులకు సంక్షేమ ఫలాలను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు కుంజ నర్సింగరావు, సంజీవ్,అలెం జంపయ్య,ఈక విజయ్ కుమార్,వజ్జ రవి,సిద్దబోయిన పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి

*కేసముద్రం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*




కేసముద్రం జెడ్పీ హైస్కూల్‌కు చెందిన ఎస్ఎస్‌సి విద్యార్థులకు ఎన్ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్టడీ మెటీరియల్ పంపిణి చేసారు. ఈమేరకు ఫౌండేషన్ ప్రతినిధి నరేష్ ఆధ్వర్యంలో వాటిని విద్యార్థులకు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మసమాజ్ మిషన్ సౌజన్యంతో విద్యా విజ్ఞాన్ సేవ కార్యక్రమంలో భాగంగా ఎస్ఎస్‌సి విద్యార్థులకు వార్షిక పరీక్షలకు ఉపయోగపడే విధంగా స్టడీ మెటీరియల్‌తో పాటు పాటిటెక్నిక్, జూనియర్ కళాశాలల ఎంట్రెన్స్ పరీక్షల స్టడీ మెటీరియల్‌ను అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఎన్ఎఫ్‌హెచ్‌సి స్థాపన లక్ష్యం గురించి, ఉన్నత విద్యకు అవసరమైన ఇతర పోటీ పరీక్షల గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. సంస్థ వ్యస్థాపకుడు సైంటిస్ట్ మోహన్ సూచనల మేరకు స్టడీ మెటీరియల్ పంపిణి చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది నర్సింహారెడ్డి, కమలాకర్, రాజేందర్, చందర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్‌లో కళా ప్రదర్శన


*కేసముద్రం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*

కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో మంగళవారం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం ఆధ్వర్యంలో కళా ప్రదర్శన నిర్వహించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, పరిసరాల పరిశుభ్రత యొక్క ప్రాధాన్యతల గురించి ప్రజలను చైతన్య పరచే విధంగా ఈ కళారూపాలను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో కళాకారులు కొమిరె వెంకన్న, బండ వెంకన్న, రాజమౌళి, ఉప్పరి సురేష్, భరత్, వెంకటేష్, శ్రీనివాసరావు, ప్రవీణ్‌కుమార్, అశ్విని, కవిత, సింధూజ, అంజలి, యాకుశావలి పాల్గొన్నారు.

## జనగామ లో జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటుకు ఎంపీ కృషి

### గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తుకు నవోదయ విద్యాలయం ఎంతో అవసరం

### కేంద్ర పాఠశాల విద్య శాఖ సెక్రటరీ మరియు కేంద్ర నవోదయ విద్యాలయ సమితి కమీషనర్ కలిసి వినతిపత్రం అందజేసిన ఎంపీ డా.కడియం కావ్య



**హన్మకొండ బ్యూరో,(ప్రభాత వార్త):** జనగామ జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయాన్ని మంజూరు చేయాలని క ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఢిల్లీలో నేడు కేంద్ర పాఠశాల విద్య శాఖ సెక్రటరీ సంజయ్ కుమార్ కు మంగళ వారం వినతి పత్రం అందజేశారు. కేంద్ర నవోదయ విద్యాలయ సమితి కమీషనర్ ప్రాచీపాండే వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సమావేశం అయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన జనగామ జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయాన్ని మంజూరు చేయాలని ఈ సందర్భంగా వినతి పత్రం అందజేశారు. జనగామ జిల్లాలో అత్యధికంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు మరియు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు ఉన్నారని, ఈ ప్రాంతం తక్కువ అక్షరాస్యత రేటును కలిగి ఉందని తెలిపారు. జవహర్ నవోదయ విద్యాలయాన్ని మంజూరు చేస్తే ఎంతో మంది నిరుపేద విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. జవహర్ నవోదయ విద్యాలయ ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ స్థలాన్ని కెటించడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. జనగామ జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు జరిగితే విద్యార్థులు ఇక్కడకు చేరుకోవడానికి మెరుగైన రవాణా సౌకర్యం ఉందని, ఇటు నేషనల్ హైవేతో పాటు రైల్ మార్గం కూడా అందుబాటులో ఉన్నట్లుగా ఎంపీ తెలియజేసారు. ఎంపీ అభ్యర్థన పట్ల కేంద్ర పాఠశాల విద్య శాఖ సెక్రటరీ సంజయ్ కుమార్, కేంద్ర నవోదయ విద్యాలయ సమితి కమీషనర్ ప్రాచీపాండే సానుకూలంగా స్పదించినట్లు ఎంపీ తెలిపారు.

## ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకి గుంటూరు పల్లి, బొల్లిగుంట రైతులతో చర్చించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**ఫిబ్రవరి 11, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :** మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి ఆర్ అండ్ బి ఇరిగేషన్ రెవెన్యూ శాఖల అధికారులతో ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు భూ సేకరణకై గుంటూరు పల్లి, బొల్లికుంట గ్రామాలకు చెందిన రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ కి ఎయిర్ పోర్ట్ రావడం ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని, పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన నగరాల్లో వరంగల్ కూడా ఒక స్థానం కలిగి ఉంటుందని, ఇందుకు ప్రతి ఒక్క రైతు సహకరించాలి అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు ఎయిర్ పోర్ట్ సర్వే కు సంబంధించిన భూములకు హద్దులు నిర్ణయించుటకు రైతులు సహకరించాలన్నారు.అలాగే రైతులు కోరిన విధంగా రోడ్డు కనెక్టివిటీ కి ప్రతిపాదనలు తయారుచేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, ఖిలా వరంగల్ తహసిల్దార్ నాగేశ్వర్ రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సేవలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి..

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### ఎంజెపి గురుకులాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:** మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మొగుళ్ళపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగుల హాజరు నమోదు పట్టిక, ల్యాబ్, ఫార్మాసి, వార్డులను తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని, ప్రతి రోజు క్రమం తప్పకుండా ఆరోగ్య సేవలకు అందుబాటులో ఉండాలని సూచించారు. సేవలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని తెలిపారు. అత్యవసర సమయాలలో ఉపయోగించే అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని, వైద్య సేవలుకు ఎలాంటి ఇబ్బంది రావొద్దని తెలిపారు. అనంతరం మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్ వంటగది, డైనింగ్ హాల్, విద్యార్థుల కోసం తయారు చేసిన మధ్యాహ్నం భోజనంను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రతి రోజు భోజనం ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశిత డైట్ మెనూ కచ్చితంగా అమలు చేయాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు ప్రతి రోజు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి రోజు భోజనాన్ని ప్రత్యేక అధికారి, వార్డెన్ తనిఖీ చేయాలని ఆదేశించారు. నాణ్యమైన కూరగాయలు, మాంసం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రవి, తహసీల్దార్ సునీత, ప్రత్యేక అధికారి శారద, ఏటీపీ లు ప్రభాకర్, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.





## జె ఈ ఈ మెయిన్స్ లో ఎస్ ర్ దూకుడు...

### నాగ సిద్దర్థకు 99.97 శాతం

**హన్మకొండ బ్యూరో, ఫిబ్రవరి 11. (ప్రభాత వార్త):** అత్యంత ప్రతిష్టాత్మక జె ఈ ఈ మెయిన్స్ 2025 లో ఎస్ ఆర్ విజయ దందు మోగించింది. గత 5 సంవత్సరాలుగా జాతీయ స్థాయిలో ఎస్ ఆర్ కాలేజీ విద్యార్థులు తమ తమ దూకుడును ప్రదర్శిస్తున్నారు. 2025 సంవత్సరానికి గాను ఎస్ ఆర్ విద్యా సంస్థలు విజయ పథకాన్ని ఎగరవేశారు.జె ఈ ఈ మెయిన్స్ లో సెషన్ ప్రవేశ పరీక్ష ల్లో వ ల్లాల నాగ సిద్దు ఏకంగా 99.97 శాతం మార్కులు సాధించి ప్రథమ స్థానం లో నిలిచాడు.ఈ సందర్భంగా ఎస్ ఆర్ విద్యాసంస్థలు ఛైర్మెన్ వరదా రెడ్డి సిద్దు ను అభినందించాడు. తాడిపత్రి తేజస్ ఉద్బేవ్ రెడ్డి 99.83 శాతం మార్కులు సాధించగా మారం రాజ వర్షిత్ రెడ్డి 99.81 ,దిద్ది ప్రజ్వల్ కుమార్ 99.77 శాతం మార్కులు సాధించగా మొత్తం 10 మంది విద్యార్థులు 99 శాతానికి పైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఎస్ ఆర్ విధ్యా సంస్థల డైరెక్టర్ లు మధుకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్ లో మరింత అత్యున్నత మార్కులు సాధించేలాగ విద్యార్థులను తీర్చి దిద్దు తామని అన్నారు.ప్రతి సంవత్సరం తమ కాలేజీ నుండి జాతీయ స్థాయిలో తమ కాలేజీ విద్యార్థులు ర్యాంకులు సాధించడం చాల సంతోషంగా ఉంది అన్నారు.



వల్లా ల నాగ సిద్దార్థ్



తాడిపత్రి తేజస్



మారం రాజ వర్శిత్ రెడ్డి

## ఎన్నికల సంఘం నిబందనల మేరకు విధులు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



**మహబూబాబాద్, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మంగళవారం త్వరలో జరుగబోయే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నేపథ్యంలో రిటర్నింగ్, అసిస్టెంట్, అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల్లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 18జెడ్పిటిసి స్థానాలకు 18రిటర్నింగ్ అధికారులు, 193ఎంపిటిసి స్థానాలకు 63మంది రిటర్నింగ్ అధికారులకు, సంబందిత ఎన్నికల విభాగం సిబ్బందికి మాస్టర్ ట్రైనర్స్ రామయ్య, ప్రవీణ్‌లతో ఉదయం, సాయంత్రం సెషన్స్ నిర్వహించడం జరిగిందని, ఎలాంటి సందేహాలు ఉన్నా నేరుగా ఫోన్‌లో క్లారిఫికేషన్ తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియకు సంబందించి విధి నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు, ఆటంకాలు లేకుండా ప్రతి ఉద్యోగి తమకు కేటాయించిన విధులను నిర్వహించాలని, ప్రతి దానికి సమాదానం ఎన్నికల సంఘం జారీచేసిన ఆర్‌వో బుక్‌లో ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణ తరగతుల్లో జిల్లా అధనపు కలెక్టర్‌లు లెనిన్ వత్సల్‌టొప్పొ, కె.వీరబ్రహ్మాచారి, సీఈవో పురుషోత్తం, డిఈవో రవీందర్‌రెడ్డి, అన్ని విభాగాల రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## హెచ్‌ఐవి స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించాలి

### జిల్లా వైద్యాధికారి జి.మురళిధర్




**మహబూబాబాద్, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** హెచ్‌ఐవి/ఎయిడ్స్ స్క్రీనింగ్ పరీక్షలను అయుశ్మాన్ ఆరోగ్య మందిరాల్లో యంఎల్‌హెచ్‌పిలు తప్పనిసరిగా చేయాలని నిర్ధారణ అయిన వారిని సంపూర్ణ సురక్ష కేంద్రాలకు పంపించి మందులు ఇప్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.మురళిధర్ అన్నారు. మంగళవారం స్థానిక ఐఎంఏ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో హెచ్‌ఐవి కేసులు జిల్లాలో పెరుగడం ఆందోళనకు గురిచేస్తుందన్నారు. అపరిచితులతో లైంగిక సంపర్కం కాకూడదని, గర్భిణీ స్త్రీలకు విధిగా హెచ్‌ఐవి టెస్ట్ నిర్వహించడం ద్వారా పాజిటివ్ వస్తే తల్లి నుండి బిడ్డకు సంక్రమించకుండా చూసుకోవచ్చని ఒక నిండు జీవితాన్ని కాపాడవచ్చని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ విజయ్, డాక్టర్ శ్రావణ్, జిల్లా డిప్యూటి మాస్‌మీడియా ఆఫీసర్ ప్రసాద్, క్లస్టర్ ప్రొగ్రాం మేనేజర్ జ్యోతి, సిఎస్‌ఓ సారయ్య, రామకృష్ణ, పురుషోత్తం, గీత, రమేష్, రమేష్, శాంతరాజ్, పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి ప్రేమ జంట ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి

మృతులు ఆలం స్వామి, ఆలం అశ్విని 15 రోజులుగా కలిసి సహజీవనం సాగిస్తున్నారు. అశ్వినికి ఇదివరకు వేరొకరితో పెళ్లి కాగా భర్త ఉండగానే ప్రియుడితో 20 రోజుల క్రితం వెళ్ళిపోయింది.దీంతో మొదటి భర్త కుల పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టించి రూ.5 లక్షలు డిమాండ్ చేసినట్టు సమాచారం. కుల పెద్దలు అంతా కలిసి తప్పు జరిగింది కాబట్టే స్వామిని రెండు లక్షలు కట్టాలని ఒప్పించినట్టు తెలిసింది. దీనిని మొదటి భర్త ఒప్పుకోకుండా పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టినట్లు సమాచారం. దీంతోనే భయపడి పోయిన ఆలం స్వామి తీసుకెళ్లిన అమ్మాయిని ఇక నువ్వు మీ ఇంటికి వెళ్ళిపో నాకు వద్దు అని పలుమార్లు గొడవలు చేసి వేధించడం వలన ఈరోజు ఉదయం కూడా నువ్వు నాకు వద్దు మీ ఇంటికి వెళ్ళు అని అబ్బాయి వాళ్ళ ఇంట్లోనే గొడవ పడగా అమ్మాయి మనస్థాపానికి గురై ఇంట్లో ఉన్న పురుగుల మందు సేవించింది.దీంతో ఆందోళన చెందిన అబ్బాయి కూడా అదే పురుగుల మందు సేవించి స్పృహ కోల్పోయారు.ఇది గమనించిన ఇంట్లో వాళ్లు హుటా హుటిన 108 కి కాల్ చేసి ఏటూరునాగారం హాస్పిటల్ కి తరలించే మార్గమద్యంలోనే ప్రాణాలు కోల్పోయారని సంచారం.